www.vaarthavedhikasurya.com

RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి | శనివారం 20, డిసెంబర్ 2025 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 209 | పేజీలు: 08 | వెల: 5/



## క్రిస్మస్ వేడుకలకు సిఎంకు ఆహ్వానం

హైదరాబాద్,డిసెంబర్19 (వార్త వేదిక సూర్య): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంత్రి అజారుద్దీన్, క్రిస్టియన్ మైనారిటీ నేతలు కలిసారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎల్బీ స్టేడియంలో నిర్వహించే క్రిస్మస్ వేడుకలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి అజారుద్దీన్, క్రిస్టియన్ మైనారిటీ నేతలు ఆహ్వానం అందించారు. ఏటా ప్రభుత్వం క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తోంది. మైనార్టీ శాఖ దీనిని చేపట్టింది.

## పార్లమెంట్ నిరవధిక వాయిదా

- చివరిరోజు ఎలాంటి కార్యక్రమాలు చేపట్టకుండానే ముగింపు

న్యూఢిల్లీ,డిసెంబరు19(వార్త వేదిక సూర్య): పార్లమెంటు శీతాకాల సమావేశాలు శుక్రవారంతో ముగిశాయి. లోక్‌సభ, రాజ్యసభలు రెండూ నిరవధిక వాయిదా పడ్డాయి. శుక్రవారం ఉదయంలోక్‌సభ ప్రారంభమైన కొద్దిసేపటికే వందేమాతర గీతాలపన అనంతరం స్పీకర్ ఓంబిర్లా సభను నిరవధిక వాయిదా వేశారు. లోక్‌సభకు ప్రధాని నరేంద్రమోడీ కూడా హాజరయ్యారు. ఆయన కూడా వందేమాతర గీతాన్ని పాడారు. అలాగే రాజ్యసభ 11 గంటలకు ప్రారంభమైంది. సభకు ఉపరాష్ట్రపతి సి.పి రాధాకృష్ణన్ హాజరయ్యారు. యధావిధిగానే ఆయన టేబుల్‌పై పత్రాలు, ప్రకటనలు, నివేదిక సంబంధించినవి ఆయన టేబుల్‌మీద ఉన్నాయి. సభ ప్రారంభమైన కొద్దిసేపటికే మిగతా 2లో..



## బంగ్లాలో హిందూ వ్యతిరేక ఆందోళనలు

- దైవదూషణ పేరుతో హిందూ యువకుడి దారుణ హత్య
- సంతాపంతో సరిపెట్టిన అధ్యక్షుడు యూనస్

ఢాకా,డిసెంబరు19(వార్త వేదిక సూర్య): బంగ్లాలో హిందూ వ్యతిరేక ఆందోళనలు మరోమారు ఉధృతం అయ్యాయి. ఈ క్రమంలో ఓ హిందూ వ్యక్తిని దుండగులు దారుణంగా చంపారు. ముఖ్యంగా, రాడికల్ శక్తులు హిందువులను టార్గెట్ చేస్తూ దాడులకు పాల్పడుతున్నారు. ఇదిలా ఉంటే, మైమన్‌సింగ్ జిల్లాలో ఒక హిందూ వ్యక్తిని 'దైవ దూషణ' చేశాడనే ఆరోపణలో కొట్టి చంపడం సంచలనంగా మారింది. బాధితుడిని 30 ఏళ్ల దీపు చంద్ర దాస్‌గా గుర్తించారు. మిగతా 2లో..



## కొత్త కొత్త ఎత్తులతో సైబర్ మోసాలు

- న్యూ ఇయర్ గిఫ్ట్, క్రిస్మస్ గిఫ్ట్ లింక్‌లను క్లిక్ చేయవద్దు
- అప్రమత్తంగా ఉండకుంటే అంతే సంగతులు
- హెచ్చరించిన సైబర్ పోలీసులు




హైదరాబాద్,డిసెంబర్19(వార్త వేదిక సూర్య): క్రిస్మస్ గిఫ్ట్, న్యూఇయర్ గిఫ్ట్ అంటూ సైబర్ నేరగాళ్లు చేసే మోసాల బారిన పడవద్దని పోలీసులు హెచ్చరించారు. ఎప్పటికప్పుడు మారుతున్న సమాజంలోని పరిస్థితులకు అనుగుణంగా సైబర్ నేరగాళ్లు వారి నేర విధానాన్ని మార్చుకుంటూ ప్రజలను మోసం చేయడానికి కొత్త కొత్త మార్గాలను ఎంచుకుంటున్నారని ప్రజలను హెచ్చరించారు. పండుగ సీజన్ ప్రారంభమైన వెంటనే ఆన్‌లైన్ షాపింగ్ ప్లాట్ ఫారమ్‌లలో విపరీతమైన మిగతా 2లో..



## ఫిల్మ్ మేకర్స్‌కి బెస్ట్ స్టేట్‌గా తెలంగాణ

- ఫిల్మ్, టెలివిజన్ ఎకో సిస్టమ్ మరింత అభివృద్ధి
- షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో మంత్రి కోమటిరెడ్డి

హైదరాబాద్,డిసెంబర్19(వార్త వేదిక సూర్య): దేశంలోనే ఫిల్మ్ మేకర్స్‌కి బెస్ట్ స్టేట్‌గా తెలంగాణను మార్చాలని రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. తెలంగాణలో ఫిల్మ్, టెలివిజన్ ఎకో సిస్టమ్‌ను మరింత అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. సులభంగా, సౌకర్యవంతంగా సినిమాల నిర్మాణానికి తెలంగాణ ఎంతో అనుకూలంగా మారిందన్నారు. సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు సహా పలువురు సినీ ప్రముఖులు, విశ్లేషకులతో కలిసి హైదరాబాద్ ప్రసాద్ ఐమ్యాక్స్‌లో హైదరాబాద్ ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ మొదటి ఎడిషన్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి వెంకట్ రెడ్డి.. ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా మిగతా 2లో..

# ఉద్యోగ నియామకాల్లో పారదర్శకతకు పెద్దపీట

### సమస్యలపై వేగంగా స్పందించి..చర్యలు తీసుకోవాలి

### వికసిత భారత్ లక్ష్య సాధనలో సర్వీస్ కమిషన్ల పాత్ర కీలకం

### పబ్లిక్ సర్వీస్ కమిషన్ల జాతీయ సదస్సులో రాష్ట్రపతి ముర్ము




హైదరాబాద్,డిసెంబర్19 (వార్త వేదిక సూర్య): ఉద్యోగ నియామకాల విషయంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్లు వేగంగా స్పందిస్తున్నాయని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. రామోజీ ఫిల్మ్‌సిటీలో నిర్వహించిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ల జాతీయ సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సదస్సులో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నా. 1950 తర్వాత యూపీఎస్సీ, పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ఏర్పాటు మొదలైంది. ఈ విషయంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కీలక పాత్ర పోషించారు. నియామకాల్లో పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యమివ్వాలి. ఎదురవుతున్న సవాళ్లకు త్వరితగతిన పరిష్కారం అవసరం అని రాష్ట్రపతి అన్నారు. నియామకాల్లో పారదర్శకత, ప్రజల్లో విశ్వసనీయత పెంచడంపై దృష్టి సారించాలని పబ్లిక్ సర్వీస్ కమిషన్లకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సూచించారు. నియామకాల్లో ఎదురవుతున్న సవాళ్లకు త్వరితగతిన పరిష్కరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. 2047 వికసిత భారత్ లక్ష్య సాధనలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ల పాత్ర కీలకమని పేర్కొన్నారు.

అలాగే నియామకాల్లో పారదర్శకత, నైతికత అవసరమని స్పష్టం చేశారు. నైపుణ్యాలు నేర్పవచ్చని కానీ సమగ్రత లోపాన్ని మాత్రం భర్తీ చేయలేమన్నారు. టెక్నాలజీ సవాళ్లను ఎదుర్కొనేలా పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని కమిషన్ చైర్మన్లకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సూచించారు. రెండు రోజుల పాటు ఈ సదస్సు జరగనుంది. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్లు.. ఈ సదస్సుకు హాజరయ్యారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ఎదుర్కొంటున్న సవాళ్లు, పరీక్షల నిర్వహణలో అనుసరిం చాల్సిన పద్ధతులు, పరస్పర సహకారంపై ఈ సదస్సులో చర్చించనున్నారు. సదస్సుకు హాజరైన రాష్ట్రపతి ముర్ముకు రామోజీ ఫిలిం సిటీలో ఘన స్వాగతం పలికారు. ఆమె వెంట తెలంగాణకు చెందిన పలువురు మంత్రులతోపాటు ఉన్నతాధికారులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మయూపీఎస్సీ చైర్మన్ అజయ్‌కుమార్, యూపీఎస్సీ కార్యదర్శి శశి రంజన్ కుమార్ తదితరులు హాజరయ్యారు. ఈ సదస్సు శనివారంతో ముగియనుంది. ఈ సదస్సుకు భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ హాజరుకానున్నారు. అంతకుముందు బొల్లారం రాష్ట్రపతి భవన్ నుంచి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము రామోజీ ఫిల్మ్‌సిటీకి చేరుకున్నారు. మిగతా 2లో..






## ప్రజావాణితో సమస్యలకు పరిష్కారం

### 74 శాతం ఫిర్యాదులు పరిష్కరించాం

### రెండేళ్ల ప్రజావాణి వార్షికోత్సవంలో భట్టి

హైదరాబాద్,డిసెంబర్19(వార్త వేదిక సూర్య): ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా సమస్యల పరిష్కారమే రాష్ట్ర ప్రభుత్వం ధ్యేయమని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇందుకోసం తామంతా అహరహం శ్రమిస్తున్నామని అన్నారు. అలాగే సమస్యల పరిష్కారానికి ప్రజావాణి ప్రారంభించిన రెండేళ్లల్లో ఇప్పటి వరకు 74 శాతం ఫిర్యాదులు పరిష్కరించామని తెలిపారు. బేగంపేట ప్రజాభవన్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి ప్రజావాణి 2వ వార్షికోత్సవానికి భట్టి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మిగతా 2లో..

## ఎంపిటిసి,జడ్పీటిసిలకు ప్రిపేర్ కండి

- పంచాయితీలకు సెలవ్.. పెట్టండి
- గులాబీ జెండాను హత్తుకున్న ప్రజలు
- ఇక అన్ని ఎన్నికల్లో మనమే గెలవాలి
- గెలిచిన సర్పంచ్‌ల అభినందనలో కెటిఆర్

రాజన్నసిరిసిల్ల,డిసెంబర్19(వార్త వేదిక సూర్య): పార్లమెంట్ ఎన్నికల్లో గెలవడం సులభం కానీ.. పంచాయతీ ఎన్నికల్లో గెలవడం కష్టమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సిరిసిల్ల జిల్లాలో కాంగ్రెస్ 10 సీట్లు గెలవలేదని.. కానీ ఇప్పుడు బీఆర్ఎస్ 80 గ్రామాల్లో గెలిచిందని తెలిపారు. సిరిసిల్ల నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, వార్డు సభ్యులతో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో సమావేశమైన కేటీఆర్.. వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ ఎన్నికలు అయిపోయాయి కాబట్టి.. పగలు, పంచాయితీలో పక్కనబెట్టి కలిసికట్టుగా ఉండాలని పిలుపునిచ్చారు. సిరిసిల్ల ప్రజలు గులాబీ జెండాను గుండెలను హత్తుకున్నారని కేటీఆర్ అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో కొన్ని చోట్ల రెండు వైపులా బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులే నిలబడ్డారని మిగతా 2లో..



## 41మంది మావోయిస్టుల లొంగుబాటు



- డిజిపి శివధర్ ఎదుట లొంగిన నక్సల్స్
- లొంగిన వారిలో రాష్ట్ర కమిటీ కార్యదర్శి ఎర్రగొల్ల రవి
- కామారెడ్డికి చెందిన వ్యక్తిగా గుర్తింపు

హైదరాబాద్,డిసెంబర్19(వార్త వేదిక సూర్య): నిషేధిత మావోయిస్టు పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో 41 మంది మావోయిస్టు ఆయుధాలతో సహా లొంగిపోయారు. వీరిలో బటాలియన్, వివిధ డివిజనల్, ఏరియా కమిటీ స్థాయి నాయకులు కూడా ఉన్నారు. మొత్తం 24 ఆయుధాలు, 733 తూటాలు, 8 బీజీఎల్ షెల్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. లొంగిపోయిన మావోయిస్టుల్లో ఇద్దరు తెలంగాణ వాళ్లు ఉండటం గమనార్హం. మిగతా 2లో..



## ఆ ఐదు గ్రామాలను తెలంగాణలో కలపండి

- పెద్దవాగు ప్రాజెక్ట్ ఆధునీకరణ పనులు పూర్తి చేయాలి
- చంద్రబాబుకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత వినతి
- ప్రసాద్ స్కీంలో భద్రాచలానికి 200 కోట్లు విడుదల చేయండి
- కేంద్రాన్ని కోరిన ఎమ్మెల్సీ కవిత

భద్రాద్రి కొత్తగూడెం,డిసెంబర్ 19(వార్త వేదిక సూర్య): పరిపాలన సౌలభ్యం కోసం ఐదు గ్రామాలను భద్రాచలంలో కలపాలని ఏపీ సీఎం చంద్రబాబుకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి చేశారు. అలాగే అశ్వరావుపేట పెద్దవాగు ప్రాజెక్ట్ ఆధునీ కరణ పనులు పూర్తి చేయాలని రెండు రాష్ట్ర ప్రభుత్వాలకు వినతి చేశారు. ప్రసాద్ స్కీంలో భద్రాచలం రామాలయానికి రెండు వందల కోట్లు నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# పార్లమెంట్ నిరవధిక వాయిదా

(మొదటి పేజీ తరువాయి)

ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ సభను నిరవధిక వాయిదా వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'నిన్న మంత్రి సమాధానం ఇచ్చే సమయంలో సభలో సభ్యుల ప్రవర్తనపై పునరాలోచించు కోవాలి. నిరసన వ్యక్తం చేయడం, కాగితాలను చింపివేయడం వంటివి సభకు తగనివి. సభ్యులు తమ ప్రవర్తనపై ఆలోచించుకోవాలి అని ఆయన అన్నారు. ఈ సెషన్ చాలా ఉత్పాదకంగా జరిగిందని, రాబోయే సెషన్లలో ఫలవంతమైన చర్చలు జరుగుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. జీరో అవర్, ప్రశ్నోత్తరాల సమయంలో నాణ్యతతో కూడిన చర్చలు చాలా విజయవంతంగా జరిగాయని ఆయన పేర్కొన్నారు. కాగా, ఈ పార్లమెంటు సమావేశాల్లో ప్రధానంగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికున్న పేరును విబి–జి రామ్ జి బిల్లుగా తెచ్చిన సవరణ బిల్లును ప్రతిపక్ష ఎంపీల ఆందోళనల మధ్యే కేంద్రం ఆమోదింపజేసుకుంది.

# బంగ్లాలో హిందూ వ్యతిరేక ఆందోళనలు

(మొదటి పేజీ తరువాయి)

గురువారం రాత్రి 9 గంటల ప్రాంతంలో అతడిపై దాడి జరిగింది. అయితే, ఈ హింసపై బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహ్మద్ యూనస్ స్పందించారు. మైమెన్సింగ్‌లో ఒక హిందూ వ్యక్తిని కొట్టి చంపిన సంఘటనను మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. న్యూ బంగ్లాదేశ్‌లో ఈ రకమైన హింసకు చోటు లేదు. ఈ క్రూరమైన నేరంలో పాల్గొన్న ఎవరినీ వదలబోము అని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. కొన్ని తీవ్రవాద గ్రూపులు నిర్వహిస్తున్న హింస పట్ల అప్రమత్తంగా ఉండాలని తాత్కాలిక ప్రభుత్వం ప్రజలను కోరింది. హింస, భయం, దహనం, విధ్వంసం వంటి చర్యలను ఖండిస్తున్నట్లు పేర్కొంది. బంగ్లాదేశ్ కీలకమైన సమయంలో చారిత్రాత్మక ప్రజాస్వామ్య పరివర్తన గుండా వెళ్తోందని, గందరగోళాన్ని సృష్టించే ప్రయత్నాలను సృష్టించి దేశం అశాంతి వైపు




ప్రయణించడాన్ని అనుమతించబోమని హెచ్చరించారు. షేక్ హసీనా అవామీ లీగ్ ప్రభుత్వాన్ని కూల్చివేయడంలో కీలక పాత్ర పోషించిన, భారత వ్యతిరేకిగా పేరుగాంచిన విద్యార్థి నాయకుడు షరీఫ్ ఉస్మాన్ హాదిని కొన్ని రోజుల క్రితం ఢాకాలో గుర్తుతెలియని వ్యక్తులు కాల్చి వెళ్లారు. ఆయన తీవ్ర గాయాలపాలై చికిత్స తీసుకుంటూ మరణించాడు. మరోవైపు, రాడికల్ శక్తులు బంగ్లాలోని మీడియా సంస్థలైన ది డైలీ స్టార్, ప్రాథోమ్ అలోలపై దాడులు జరిగాయి. ఈ సమయంలో ప్రభుత్వం మాట్లాడుతూ.. తాము జర్నలిస్టులతో ఉన్నామని, ఉగ్రవాదం, హింసకు తీవ్రంగా క్షమాపణలు చెబుతున్నామని పేర్కొంది.

# కొత్త కొత్త ఎత్తులతో సైబర్ మోసాలు

(మొదటి పేజీ తరువాయి)

విక్రయాలు ప్రారంభమవుతాయని కొంత మందికి క్రిస్మస్ గిఫ్ట్ అంటూ, న్యూఇయర్ గిఫ్ట్ అంటూ వాట్సాప్ లేదా ఇమెయిల్‌లో సందేశాలతో లింక్ లు వస్తుంటాయని, ఆ లింక్ లను క్లిక్ చేసి మోసపోవద్దని, చిన్నగా 500 డాలర్లు గిఫ్ట్ కార్డ్‌ను గెలుచుకోండి అని మెసేజ్‌లు వస్తుంటాయని, ఆ లింక్ లపై క్లిక్ చేసిన తర్వాత దానితో ఓ లింక్ కూడా ఉంటుందని, దీనికి ఇచ్చే కాప్షన్ కూడా మిమ్ములను ఆ లింక్ క్లిక్ చేసే విధంగా పురిగొల్పుతుందన్నారు. కాబట్టి ఎలాంటి పరిస్థితిలలోను అపరిచితుల నుంచి వచ్చిన లింక్ లపై క్లిక్ చేయవద్దని, మీ వ్యక్తిగత సమాచారం పాన్‌కార్డు నంబర్, పాన్‌కార్డ్ ఫోటోలు అపరిచిత లింక్ లలో పంచుకోవద్దు అని సూచించారు. ఒకవేళ ఆ లింక్‌లో వివరాలు ఇస్తే మీ వ్యక్తిగత వివరాలు మీ ఫోన్ నంబర్ ఆధారంగా మీ బ్యాంక్ ఎకౌంట్ నుంచి డబ్బులు ఖాళీ అవుతాయని హెచ్చరించారు. ఆన్‌లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఒకవేళ ఏదైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే సంబంధిత మీ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ కి వెళ్ళి ఫిర్యాదు చేయాలని, లేదా సైబర్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు, మీ దగ్గర లోని పోలీసు స్టేషన్ నంబర్ కు గాని కాల్ చేయాలని, లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ లో ఫిర్యాదు చేయాలని తెలిపారు.

# ప్రజావాణితో సమస్యలకు పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి)

ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ప్రజావాణి ఇన్‌ఛార్జి దివ్యదేవరాజన్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు లబ్దిదారుల తమ అనుభవాల పంచుకున్నారు. అంకితభావంతో సేవలు



అందించి.. ఫిర్యాదుల పరిష్కారానికి కృషి చేసిన అధికారులను సన్మానించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ... రాష్ట్రంలోని వివిధ వర్గాల నుంచి వస్తున్న అనేక సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్ రూపొందించి, అన్ని శాఖలతో సమన్వయం చేస్తున్నామని తెలిపారు. ప్రజావాణికి స్పందన లేదని విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని ఆక్షేపించారు. ఎంత దుష్ప్రచారం చేసినా ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. అధికారానికి దూరమైన విపక్షం ఎన్ని విమర్శలు చేసినా.. తాము మరింత ముందుకు వెళ్తామన్నారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో వనరులు ప్రజలకు ఉపయోగపడేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజావాణి విజయవంతం చేసిన చిన్నారెడ్డి, దివ్యాదేవరాజన్‌కు భట్టి అభినందనలు తెలిపారు.

# ఉద్యోగ నియామకాల్లో పారదర్శకతకు పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి)

దేశంలోని పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్‌పర్సన్ల జాతీయ సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శీతాకాల విడిది కోసం హైదరాబాద్ వచ్చిన ద్రౌపదీ ముర్ము.. బొల్లారంలోని రాష్ట్రపతి నిలయం నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో రామోజీ ఫిల్మ్‌సిటీకి చేరుకున్నారు. రాష్ట్రపతి వెంట




గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మంత్రి సీతక్క ఉన్నారు. దేశంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ఎదుర్కొంటున్న సవాళ్లపై చర్చించారు. సదస్సు అనంతరం సాయంత్రం రామోజీ ఫిల్మ్‌సిటీలో వివిధ ప్రదేశాలను ద్రౌపదీ ముర్ము సందర్శించారు.

# ప్రతి నియోజకవర్గానికి సాగునీరు

**వచ్చే జూన్ నాటికి సీతారామతో నీరు అందిస్తాం**

**పాలేరుకు గోదావరి జలాలను రప్పించడమే లక్ష్యం**

**జిల్లాను అన్ని విధాల అభివృద్ధి చేసే సంకల్పంతో పనులు**

**మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి**

ఖమ్మం,డిసెంబర్19(వార్త వేదిక సూర్య): ఖమ్మం జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో రాబోయే జూన్ నాటికి 25 వేల ఎకరాలకు సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగు నీరు అందిస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. టన్నెల్స్ అన్నింటినీ శరవేగంగా పూర్తి చేసి అన్నదాతలకు సాగు నీరు అందించాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పుకొచ్చారు. పాలేరుకు గోదావరి జలాలు వస్తేనే సీతారామ లక్ష్యం పూర్తవుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు తుమ్మల. మరోవైపు స్వామి నారాయణ స్కూల్ నిర్మాణం జరుగుతోందని.. వెలుగుమట్ల అర్బన్ పార్క్ నిర్మాణం పూర్తి చేసి మంచి మ్యూజియం, పార్క్ ఏర్పాటు చేయబోతున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. జిల్లాను అన్ని విధాలా నంబర్ వన్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు మంత్రి తుమ్మల తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో జిల్లాను అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఖమ్మం కలెక్టరేట్‌లో మీడియా సమావేశం నిర్వహించిన మంత్రి.. ఈ సందర్భంగా కాంగ్రెస్ సర్కార్ చేపడుతున్న పనులను వివరించారు. పర్యాటక ప్రాంతంగా ఖమ్మంను అభివృద్ధి చేస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు మంత్రి. ప్రపంచస్థాయి డిజైన్‌తో నగరంలో క్రికెట్ స్టేడియం నిర్మాణం చేస్తున్నామని మంత్రి తుమ్మల వెల్లడించారు. సర్దార్ పటేల్ స్టేడియంలో సింథటిక్ ట్రాక్ పూర్తి కావొచ్చిందని వెల్లడించారు. ఖిల్లాకు రోప్ వే పనులు ప్రారంభమయ్యాయని.. జూన్ నాటికి మున్నేటిపై కేబుల్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేస్తామని పేర్కొన్నారు. నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణం పూర్తి కావొచ్చిందని.. అలాగే శిల్పారామం ఏర్పాటు చేస్తున్నామని



చెప్పారు. మెడికల్ కళాశాల నిర్మాణం శరవేగంగా జరుగుతోందని చెప్పుకొచ్చారు. ఖమ్మంలో హరిత హోటల్ నిర్మాణం చేయబోతున్నామని చెప్పారు. 20ఎకరాలను టీటీడీకి అందజేస్తున్నామని.. వారి ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణం జరుగుతుందని వెల్లడించారు. మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ మిగిలిన అన్ని చెరువులకూ కృష్ణా జలాలు అందజేస్తున్నామని అన్నారు.

# ఆ ఐదు గ్రామాలను తెలంగాణలో కలపండి

(మొదటి పేజీ తరువాయి)

ఆదివాసులు, గిరిజనుల సంక్షేమం కోసం చేసిన ఖర్చులపై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క శ్వేతపత్రం విడుదల చేయాలని కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. జాగృతిబాటలో భాగంగా ఆమె జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా శుక్రవారం నాడు మీడియాతో మాట్లా



డుతూ.. రేవంత్ పాలనలో ఆదివాసులు, గిరిజనులకు ఏం చేశారో వెల్లడించాలన్నారు. సింగరేణి పుట్టినిల్లు ఇల్లందులో కొత్త బొగ్గు బావులు మొదలు పెట్టాలని అన్నారు. సింగరేణి కార్మికులు సంక్షేమం కోసం కాకుండా సీఎం రేవంత్ ఫుట్ బాల్ కోసం పది కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. ముగ్గురు మంత్రులు ఉన్న జిల్లాలో కొత్తగూడెంకు ప్రాధాన్యం లేదని విమర్శించారు. ఒక మంత్రి కొత్తగూడెంను దత్తత తీసుకోవాలని.. కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు పెంచాలన్నారు. మణుగూరు ఓసీ 2 ప్రైవేటీకరణ అడ్డుకుంటామని స్పష్టం చేశారు. సీతారామ ప్రాజెక్టు నీళ్లు భద్రాద్రి జిల్లాలో పొలాలకు అందించాలని డిమాండ్ చేశారు. ఆంధ్రాలో విలీనమైన ఎటపాక పురుషోత్తమ పట్నం, గుండాల, పిచుకులపాడు, కన్నాయిగూడెం గ్రామాలను భద్రాచలంలో కలపాలన్నారు. ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి నిధులు ఎందుకు విడుదల చేయలేదని ప్రశ్నించారు. కొత్తగూడెంలో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటులో గత ప్రభుత్వం, ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం చేశాయని విమర్శించారు. కొత్తగూడెం బైపాస్ రోడ్డు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఆదివాసులు, గిరిజనులకు రిజర్వేషన్లు ఉన్నాయని వారిని నిర్లక్ష్యం చేయొద్దన్నారు. సింగరేణి నిర్వాసిత గ్రామాల ప్రజలకు న్యాయం చేయాలని కవిత డిమాండ్ చేశారు.

# వ్యవసాయ సహకార పాలకవర్గాల రద్దు

**గడువు ముగియడంతో ప్రభుత్వం ఉత్తర్వులు**

హైదరాబాద్,డిసెంబర్19(వార్త వేదిక సూర్య): తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పీఏసీఎస్ చైర్మన్లు, డైరెక్టర్ల పాలక వర్గాలను రద్దు చేసింది. అలాగే తొమ్మిది జిల్లాల డీసీసీబీలను సైతం తొలగించింది. ఈ మేరకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ డీసీసీబీల పాలకమండళ్ల కాలపరిమితి ముగియడంతో రద్దు చేసినట్లు తెలిపింది. ఈ మేరకు పీఏసీఎస్‌లకు పర్సన్ ఇన్‌ఛార్జిలను నియమించాలని వ్యవసాయశాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఈ ఇన్‌ఛార్జిలు కొనసాగుతారని పేర్కొంది. ఈ ఏడాది ఆగస్టు 14వ తేదీతో పీఏసీఎస్‌ల పదవీకాలం ముగిసిందని ప్రభుత్వం వివరించింది. వ్యవసాయాభివృద్ధి, రైతు సంక్షేమం కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల (పీఏసీఎస్)ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ సహకార సొసైటీల నిర్వహణకు ఎన్నికల




ద్వారా పాలకవర్గాలను నియమిస్తుంది. సొసైటీల సామర్థ్యాలకు అనుగుణంగా చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు ఉంటారు. ఎన్నికైన పాలకవర్గాలు ప్రభుత్వం ద్వారా వ్యవసాయ, దాని అనుబంధ రంగాల అభివృద్ధికి రైతుల సంక్షేమానికి అమలయ్యే పథకాలను అందిస్తాయి. ప్రతి ఐదేళ్లకు ఒకసారి ఎన్నికల ద్వారా ఈ పాలకవర్గాలను ప్రభుత్వం నియమిస్తుంది. 2020, ఫిబ్రవరిలో కేసీఆర్ ప్రభుత్వం ఈ ఎన్నికలను నిర్వహించింది. ఈ ఎన్నికల ద్వారా పదవులు పొందిన వారి పదవి కాలం ఈ ఏడాది ఫిబ్రవరితో ముగిసింది. వారి పదవి కాలాన్ని ఆరు నెలల పొడిగించింది. తాజాగా పాలకవర్గాలను రద్దు చేసింది.

# ఎంపిటిసి,జడ్పీటిసిలకు ప్రిపేర్ కండి

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. త్వరలోనే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరగబోతున్నాయని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీకి, మండల పరిషత్‌కు అనుసంధానకర్త ఎంపీటీసీ అని కేటీఆర్ తెలిపారు. అలాగే జిల్లా పరిషత్‌కు, మండల పరిషత్‌కు సమన్వయకర్త జడ్పీటీసీ అని పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికలతో పంచాయితీలు పక్కనపెట్టాలని సూచించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పల్లెపల్లెనా డంపింగ్ యార్డులు, ప్రగతి వనాలు ఏర్పాటు చేశామని కేటీఆర్ గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పల్లెలు నిర్వీర్యం అయ్యాయని విమర్శించారు.సిరిసిల్లలో ఉన్న 57 ఎంపీటీసీ స్థానాలు గెలిచేలా కార్యకర్తలు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. అందరూ కలిసి కాంగ్రెస్‌పై కొట్లాడాలన్నారు. గులాబీ గెలుపును చూసి కాంగ్రెస్ పరేషన్ అయితోందని తెలిపారు. ఓడిపోయిన అభ్యర్థులు కూడా ధైర్యంగా ఉండాలని ధైర్యం చెప్పారు. రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీచేయాలన్నారు. పాత తరం నాయకులు, కొత్త తరాన్ని కలుపుకుంటూ ముందుకుపోవాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అప్పటికప్పుడు మాటలు మారుస్తున్నారని కేటీఆర్ అన్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రేవంత్ రెడ్డి మొదట 66 శాతం సర్పంచ్ స్థానాలు గెలిచామని చెప్పారని తెలిపారు. వెంటనే మాటమార్చి స్థానిక ఎన్నికలతో పార్టీకి సంబంధం లేదంటున్నాడని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి లాగే ఫిరాయింపు ఎమ్మెల్యేలు కూడా మాటలు మారుస్తున్నారని అన్నారు. అభివృద్ధి కోసం కాంగ్రెస్‌లో చేరానని కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్ రెడ్డి చెప్పారని గుర్తుచేశారు. ఇప్పుడు మాటమార్చి బీఆర్ఎస్‌లోనే ఉన్నామని చెబుతున్నారని తెలిపారు. ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని పరిస్థితిలో కడియం, పోచారం ఉన్నారని విమర్శించారు. గడ్డిపోచలాంటి పదవి కోసం చూరుకు గబ్బిలాల్లా వేలాడుతున్నారని ఎద్దేవా చేశారు.గెలుపు కోసం కాంగ్రెస్ ఎన్ని అరాచకాలు చేసినా ప్రజలు మాత్రం బీఆర్ఎస్‌తోనే ఉన్నారని కేటీఆర్ స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో గులాబీ ప్రభంజనమే అందుకు నిదర్శనమని చెప్పారు. సర్పంచ్ అయినా ఎమ్మెల్యే, ఎంపీలు అయినా ప్రజల కోసమే పనిచేయాలని అన్నారు. ప్రతిపైసా ప్రజల కోసమే ఖర్చు పెట్టాలని సూచించారు. ఐదు అంచెల్లో ప్రభుత్వాన్ని ఎలా నడపాలో అంబేద్కర్ రాజ్యాంగంలో చెప్పారని గుర్తుచేశారు. కేంద్రం పైసలు ఇయ్యకున్నా.. రాష్ట్ర నిధులు ఉంటాయని తెలిపారు. గ్రామ పంచాయతీ నిధులు ఫైనాన్స్ కమిషన్ నుంచి వస్తాయని పేర్కొన్నారు. దాన్ని ఆపే హక్కు ఎమ్మెల్యేలకు లేదు.. సీఎం రేవంత్ రెడ్డికి కూడా ఉండదని స్పష్టం చేశారు.

# 41మంది మావోయిస్టుల లొంగుబాటు

(మొదటి పేజీ తరువాయి)

పోలీసుల వివరాల ప్రకారం.. లొంగిపోయిన వారిలో ఆరుగురు డివిజనల్/కంపెనీ స్థాయి కమిటీ సభ్యులు, 12 మంది ఏరియా/ప్లాటూన్ కమిటీ సభ్యులు, 23 మంది సాధారణ పార్టీ సభ్యులు ఉన్నారు. ఇన్సాస్ ఎల్ఎంజీ, ఏకే47, ఎస్ఎల్ఆర్, ఇన్సాస్ రైఫిళ్లు, .303 రైఫిళ్లు తదితర ఆయుధాలు లొంగుబాటులో భాగంగా అప్పగించారు. మావోయిస్టు పార్టీలో సంస్థాగత బలహీనత, నాయకత్వంపై నమ్మకం తగ్గడం, అడవుల్లో తీవ్ర జీవన కష్టాలు, భద్రతా బలగాల ఒత్తిడి కారణంగానే తాము ప్రధాన జనజీవనంలోకి రావాలని నిర్ణయించుకున్నట్లు లొంగిపోయిన మావోయిస్టులు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపుకు స్పందనగా ఈ నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. లొంగిపోయిన వారికి రాష్ట్ర పునరావాస విధానం ప్రకారం డివిజనల్ కమిటీ సభ్యులకు రూ.5 లక్షలు, ఏరియా కమిటీ సభ్యులకు రూ.4 లక్షలు, పార్టీ సభ్యులకు రూ.లక్ష చొప్పున ప్రోత్సాహకం అందించనున్నారు. ఆయుధాలపై అదనపు



రివార్డు కూడా ఇవ్వనున్నారు. మొత్తంగా రూ.1.46 కోట్లకు పైగా నగదు ప్రోత్సాహకాలు లభించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ లొంగుబాటుతో తెలంగాణలో మావోయిస్టు కార్యకలాపాలు మరింత బలహీనపడతాయని, మిగిలిన అజ్ఞాత కేడర్లు కూడా హింసను వీడి జనజీవనంలోకి రావాలని పోలీసులు పిలుపునిచ్చారు.నక్సలిజాన్ని రూపుమాపేందుకు, మావోయిస్టులను ఏరివేసేందుకు కేంద్రం ఆపరేషన్ కగార్ ను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఎంతోమంది మావోలు భద్రతబలగాల ఎన్ కౌంటర్ లో మృతిచెందారు. మరికొందరు పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఈ క్రమంలో తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట 40 మంది మావోయిస్టులు లొంగిపోయారు. డీజీపీ సమక్షంలో జనజీవన స్రవంతిలో మావోయిస్టులు కలిసిపోయారు.. లొంగిపోయిన వాళ్లలో ముగ్గురు రాష్ట్రస్థాయి లీడర్లు.. కొందరు హిడ్మా బెటాలియన్ కమాండర్స్ ఉన్నారు. లొంగిపోయిన వారిలో కామారెడ్డికి చెందిన రాష్ట్ర కమిటీ కార్యదర్శి ఎర్రగొల్ల రవి, ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఆరుగురు డివిజన్ కమిటీ సభ్యులు, ఇద్దరు తెలంగాణ వాసులు ఉన్నారు. మిగతా మావోయిస్టు లంతా ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారిగా డీజీపీ శివధర్‌రెడ్డి పేర్కొన్నారు. మావోయిస్టుల వద్ద నుంచి 24 తుపాకులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. లొంగిపోయిన వారిలో ఇద్దరు సెంట్రల్ విజన్ కమాండర్లు ఉన్నట్లు డీజీపీ వెల్లడించారు. తెలంగాణ పోలీసుల మేజర్ ఆపరేషన్ సక్సెస్‌తో మావోయిస్ట్ పార్టీకి మరో ఎదురు దెబ్బ తగిలినట్లైంది.

# ఫిల్మ్ మేకర్స్‌కి బెస్ట్ స్టేట్‌గా తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

ఉందన్నారు. హైదరాబాద్ ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ – 2025.. మన హైదరాబాద్‌కు, మన తెలంగాణకు ఒక మంచి ఆరంభం అని పేర్కొన్నారు. హైదరాబాద్ అంటేనే సినిమాగా పేరుగాంచింద న్నారు. దేశం నలుమూలల నుంచి ఇక్కడికి వచ్చి సినిమాలు చేస్తున్నారని పేర్కొన్నారు. పెద్ద సినిమాలు ఒకవైపు.. షార్ట్ ఫిల్మ్స్ మరోవైపు తీయడం వల్ల హైదరాబాద్ పేరు ప్రఖ్యాతలు మరింత పెరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. కొత్త టాలెంట్ ఎక్కువగా షార్ట్ ఫిల్మ్స్ నుంచి వస్తోందన్నారు మంత్రి. షార్ట్ ఫిల్మ్స్ యువతకు ఫ్రీడమ్ ఇస్తాయని.. కొత్తగా ఆలోచించడానికి.. కొత్తగా ట్రై చేయడానికి.. తమ కథని తమ స్టైల్‌లో చెప్పడానికి.. అవకాశాన్ని కల్పిస్తాయన్నారు కోమటిరెడ్డి. ఈరోజు పెద్ద స్థాయిలో ఉన్న చాలామంది ఫిల్మ్ మేకర్స్ మొదట షార్ట్ ఫిల్మ్స్‌తోనే మొదలుపెట్టారని గుర్తు చేశారు మంత్రి. సినిమాటోగ్రఫీ మంత్రిగా తాను ఒక విషయం స్పష్టంగా చెప్తున్నానని.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం సినిమా రంగానికి పూర్తి మద్దతుగా ఉంటుందని భరోసా ఇచ్చారాయన. 'మంచి టాలెంట్‌కు అవకాశం రావాలి.. యువ ఫిల్మ్ మేకర్స్ ముందుకు రావాలి.. వాళ్లకు సరైన ప్లాట్‌ఫామ్ ఉండాలి.. అదే మా ప్రభుత్వ ఆలోచన.' అని ఉద్ఘాటించారు మంత్రి కోమటిరెడ్డి. తమ లక్ష్యం చాలా సింపుల్ అని.. దేశంలోనే ఫిల్మ్ మేకర్స్‌కి బెస్ట్ స్టేట్‌గా తెలంగాణను మార్చాలన్నారు. అనుమతులు ఈజీగా ఉండాలి. సదుపాయాలు బాగుండాలి. అందుకోసం ప్రభుత్వం సీరియస్‌గా పని చేస్తోంది. ఈ ఫెస్టివల్‌లో నాకు ప్రత్యేకంగా నచ్చిన విషయం ఒకటి ఉంది. నార్త్ ఈస్ట్ రాష్ట్రాల నుంచి వచ్చిన ఫిల్మ్ మేకర్స్ పాల్గొనడం అని అన్నారు. ఎనిమిది రాష్ట్రాల కథలు ఇక్కడ మనం చూస్తున్నాం. హైదరాబాద్ అంటే మినీ ఇండియా. ఇలాంటి కార్యక్రమాలు మన దేశాన్ని ఇంకా దగ్గర చేస్తాయి. ఇక్కడ ఉన్న ప్రతి ఫిల్మ్ మేకర్‌కు నేను చెప్పదలుచుకున్నది ఒక్కటే. అవార్డు వచ్చినా రాకపోయినా.. మీ కథకి విలువ ఉంది. 15-20 నిమిషాల షార్ట్ ఫిల్మ్ కూడా మనసులను తాకగలదు. ధైర్యంగా కొత్త కథలు చెప్పండి. ముందుకు వెళ్లండి.' అంటూ యువ ఫిల్మ్ మేకర్స్‌లో ఉత్తేజాన్ని నింపారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. హైదరాబాద్‌లో ఇంటర్నేషల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ నిర్వహించడం తెలంగాణకు మైలురాయిగా పేర్కొన్న మంత్రి కోమటిరెడ్డి.. యువ ప్రతిభావంతులను వెలికితీసేందుకు, కొత్త ఆలోచలనకు అంకురార్పణ చేసేందుకు లఘు చిత్రాలు ఎంతో దోహదపడతాయన్నారు. సినిమాల్లో ప్రజల సంస్కృతి, జీవన విధానాన్ని ప్రతిబింబించాలని మంత్రి జూపల్లి.. ఔత్సాహిక దర్శక నిర్మాతలకు సూచించారు.

కాగా, ఈ కార్యక్రమంలో ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు, ఎఫ్‌డీసీ ఎండీ సీహెచ్ ప్రియాంక, నిర్వాహకులు ఉమా మహేశ్వరరావు, ఇతర ప్రతినిధులు, ప్రముఖులు పాల్గొన్నారు.

ఎఫ్‌డీసీ, దాదా సాహెబ్ పాల్కే స్కూల్ ఆఫ్ ఫిల్మ్ స్టడీస్,






తెలంగాణ టూరిజం శాఖ ఆధ్వర్యంలో ఐమ్యాక్స్‌లో రేపు, ఎల్లుండి ఇంటర్నేషల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో చిత్రాలను ప్రదర్శించనున్నారు. సుమారు 10 దేశాల నుంచి 700కుపైగా లఘు చిత్రాలు ప్రదర్శనకు రాగా.. వాటిలో ఉత్తమ చిత్రాలను జ్యూరీ సభ్యులు ఎంపిక చేసి ప్రదర్శించనున్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## శబరిమల మహాపాదయాత్ర పూర్తి చేసిన భక్తుడు ఓరుగంటి మల్లేష్ గుప్తాకు ఘన సన్మానం

మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 19(వార్త వేదిక సూర్య): సువర్ణభూమి శబరిమల మహా పాదయాత్రలో భాగంగా శ్రీ వాసవి అమ్మవారి భక్తుడు, బాబుల్ రెడ్డినగర్ (కాటేదాన్) కు చెందిన ఓరుగంటి మల్లేష్ గుప్తా ఆరోసారి కాటేదాన్ అయ్యప్ప స్వామి దేవాలయం నుంచి పాదయాత్రగా బయలుదేరి శబరిమల చేరుకొని శ్రీ అయ్యప్ప స్వామి దర్శనాన్ని విజయవంతంగా పూర్తి చేసుకుని తిరిగి వచ్చిన సందర్భంగా ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా బాబుల్ రెడ్డి నగర్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో చిరు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జీహెచ్‌ఎంసీ వార్డు సభ్యులు సోమ శ్రీనివాస్, పల్లపు జగన్, సురేష్, రమేష్, లింగం, అరుణ్, రవి పాల్గొన్నారు. అలాగే వాసవి దేవాలయ వ్యవస్థాపక వర్కింగ్ ప్రెసిడెంట్ అర్థం శ్రీనివాస్ గుప్తా, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు గుడిపల్లి శేఖర్ గుప్తా, వ్యవస్థాపక సభ్యులు శ్రీ సోమ అశోక్ గుప్తా, పూరి శ్రీనివాస్ గుప్తా, గంగూలీ నరసింహా గుప్తా పాల్గొన్నారు. అదేవిధంగా ఆర్యవైశ్య మండల సంఘం అధ్యక్షుడు వనమాల సురేష్ గుప్తా, వల్లకొండ విజయకుమార్ గుప్తా, చిగుళ్లపల్లి సత్యనారాయణ గుప్తా, పాండు గుప్తా, ఎస్. ప్రకాష్ గుప్తా, ప్రశాంత్ పంతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ కాలనీ శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ దేవాలయంలో అమావాస్య అన్నప్రసాద వితరణ

### దేవాలయానికి గ్యాస్ పొయ్యి విరాళం అందజేసిన ఓరుగంటి విజయలక్ష్మి

మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 19(వార్త వేదిక సూర్య): మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని ఆదర్శ కాలనీలో గల శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ దేవాలయంలో అమావాస్య సందర్భంగా భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందారు. అదేవిధంగా ఆదర్శ కాలనీకి చెందిన ఓరుగంటి విజయలక్ష్మి పోచమ్మ దేవాలయానికి గ్యాస్ పొయ్యిని విరాళంగా





అందజేశారు. ఈ సందర్భంగా దేవాలయ నిర్వాహకులు ఆమెను శాలువాతో సత్కరించి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, భక్తుల సహకారంతోనే ఇలాంటి సేవా కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించ గలుగుతున్నామని, ముఖ్యంగా అమ్మవారి కృపతో అన్నప్రసాదం ద్వారా భక్తులకు సేవ చేయడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ధార్మిక, సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీ వాసులు, భక్తులు, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ జోన్ కార్యాలయంలో రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ - కఠిన హెచ్చరికలు

మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 19(వార్త వేదిక సూర్య): రాజేంద్రనగర్ జోన్ కార్యాలయంలో శుక్రవారం సమావేశం నిర్వహించగా, రాజేంద్రనగర్ జోన్ డీసీపీ అత్తాపూర్, నర్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లు, వారి అనుచరులు మరియు సన్నిహితులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా డీసీపీ రౌడీషీటర్లకు కఠిన హెచ్చరిక జారీ చేశారు. బెయిల్‌పై





ఉన్నవారు తమ బెయిల్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ముఖ్యంగా అర్ధరాత్రి వేళల్లో ప్రజా ప్రదేశాల్లో తిరగకుండా ఉండాలని స్పష్టంగా ఆదేశించారు. బెయిల్ నిబంధనలను ఉల్లంఘించిన పక్షంలో వెంటనే బెయిల్ రద్దు చేసి, న్యాయస్థాన రిమాండ్‌కు పంపడంతో పాటు సంబంధిత కేసుల్లో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని, నేరాలకు పాల్పడితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని డీసీపీ స్పష్టం చేశారు.






# మానవ రహిత వ్యవసాయ దిశగా జయశంకర్ విశ్వవిద్యాలయం తొలి అడుగు

### అగ్రి రోబోటిక్స్ ప్రయోగశాలను ప్రారంభించిన ఎస్‌బీఐ చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి

### 2030 నాటికి రైతు పొలాల్లోకి రానున్న రోబోలు - ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య

మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 19(వార్త వేదిక సూర్య): రాష్ట్ర బ్యాంకు ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాల యంలో ఏర్పాటు చేసిన తొలి దశ అగ్రి రోబోటిక్స్ ప్రయోగశాలను రాష్ట్ర బ్యాంకు చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి, విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్యలతో కలిసి నేడు ప్రారంభించారు. భారతదేశంలోని వ్యవసాయ విశ్వవిద్యాలయాల్లో తొలిసారిగా ఇలాంటి ఆధునిక అగ్రి రోబోటిక్స్ ప్రయోగశాలను జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాల యంలో ఏర్పాటు చేయడం విశేషం. ఈ సందర్భంగా చల్లా శ్రీనివాసులు శెట్టి మాట్లాడుతూ, తాను ఈ విశ్వవిద్యాలయానికి పూర్వ విద్యార్థినని గుర్తుచేసుకుంటూ, తన వంతు సహకారంగా ఇలాంటి ఆధునిక ప్రయోగశాలను ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సుమారు ఏడాది క్రితం ఉపకులపతి అల్దాస్ జానయ్య, నాటి డీన్ డాక్టర్ జెల్లా సత్యనారాయణలతో కలిసి అగ్రి రోబోటిక్స్ ప్రయోగశాల ప్రతిపాదనను తన దృష్టికి తీసుకు వచ్చారని తెలిపారు. భవిష్యత్తు వ్యవసాయ రంగానికి అవసరమైన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర బ్యాంకు ఫౌండేషన్ ద్వారా విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న అగ్రి హబ్‌కు ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించినట్లు వివరించారు. రాష్ట్ర బ్యాంకు లావాదేవీలను డిజిటల్ విధానంలోకి తీసుకువచ్చే ప్రక్రియలో తాను కీలక పాత్ర పోషించానని, ప్రస్తుతం ప్రతిరోజూ కోట్లాది యూపీఐ లావాదేవీలు జరుగుతున్నాయని వెల్లడించారు. యువతను వ్యవసాయ రంగం వైపు ఆకర్షించడంలో కృత్రిమ మేధస్సుతో కూడిన డ్రోన్లు, రోబోటిక్స్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఒకే ఏడాదిలో ప్రయోగశాల ప్రతిపాదన కార్యరూపం దాల్చి తొలి దశ ల్యాబ్ ఏర్పాటు చేసినందుకు విశ్వవిద్యాలయ అధికారులు, సిబ్బంది, రాష్ట్ర బ్యాంకు ఫౌండేషన్ ప్రతినిధులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య మాట్లాడుతూ, 2047 వికసిత్ భారత లక్ష్యం, 2047 తెలంగాణ అభ్యుదయ లక్ష్యాల సాధనలో వ్యవసాయ, గ్రామీణ రంగాలు కీలక పాత్ర పోషించనున్నాయని అన్నారు. భవిష్యత్తు వ్యవసాయం పూర్తిగా కృత్రిమ మేధ ఆధారిత సాంకేతిక పరిజ్ఞానంపై ఆధారపడి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో మానవ రహిత వ్యవసాయ సాధనలో భాగంగా రాష్ట్ర బ్యాంకు ఫౌండేషన్ సహకారంతో అగ్రి రోబోటిక్స్ ప్రయోగశాలను ప్రారంభించామని తెలిపారు. 2030 నుంచి 2035 నాటికి తెలంగాణ రాష్ట్ర రైతుల పొలాల్లో రోబోలు, డ్రోన్లు, మానవ రహిత ట్రాక్టర్లు, సెన్సార్ల వినియోగం విస్తృతంగా జరగనుందని, ఆ దిశగా విశ్వవిద్యాల యాల్లో పరిశోధనలు వేగంగా కొనసాగుతున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో అగ్రి హబ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి. వెంకటేశ్వర్లు, అగ్రి రోబోటిక్స్ ప్రయోగశాల ప్రాజెక్టు అధిపతి డాక్టర్ జెల్లా సత్యనారాయణ, విశ్వవిద్యాలయ అధికారులు, రాష్ట్ర బ్యాంకు సీనియర్ అధికారులు ఎస్. రాధాకృష్ణన్, సంజయ్ ప్రకాష్, జగన్నాథ్ సాహూ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు, శాస్త్రవేత్తలు, అధికారులు పాల్గొన్నారు.

# మహిళా రైతుల ఆర్థిక సాధికారతకు పెరటి కోళ్ల పెంపకం ఒక వరం

### రాజశ్రీ కోళ్ల పెంపకంపై మహిళా రైతులకు అవగాహన సదస్సు

మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 19(వార్త వేదిక సూర్య): గ్రామీణ ప్రాంత మహిళా రైతులు ఆర్థికంగా ఎదగడానికి పెరటి కోళ్ల పెంపకం ఎంతో కీలకమని పి.వి. నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం పరిశోధన నిర్దేశకులు డాక్టర్ సి.హెచ్. హరికృష్ణ అన్నారు.

భారత వ్యవసాయ పరిశోధన మండలి షెడ్యూల్ కులాల ఉప ప్రణాళిక కింద, యువ రైతుల సంఘం కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయంతో వనపర్తి జిల్లాకు చెందిన షెడ్యూల్ కులాల మహిళా రైతుల కోసం రాజేంద్రనగర్‌లోని కోళ్ల పరిశోధన స్థానం లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం పొందే అవకాశం కలిగిన రాజశ్రీ పెరటి కోళ్ల పెంపకం పట్ల మహిళా రైతులు ఆసక్తి చూపాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కృష్ణ దైద మాట్లాడుతూ, పెరటి కోళ్ల పెంపక రంగంలో ఉన్న నూతన వ్యాపార అవకాశాలను వివరించారు. అలాగే ప్రధాన



శాస్త్రవేత్తలు డాక్టర్ అనిల్ పవన్, డాక్టర్ రామకృష్ణ మరియు యువ రైతుల సంఘం కృషి విజ్ఞాన కేంద్రం మదనపురం నిపుణులు డాక్టర్ భవాని గారు మహిళా రైతులకు రాజశ్రీ కోడి జాతి ప్రత్యేకతలను వివరించారు. ఈ కోడి జాతి తక్కువ ఖర్చుతో పెరిగి, నాణ్యమైన గుడ్లు మరియు మాంసాన్ని అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇరవై మంది మహిళా రైతులు కోళ్ల పెంపక కేంద్రాన్ని సందర్శించి, పెంపకంలోని ఆధునిక పద్ధతులు మరియు నిర్వహణా మెళకువలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు.








# జిల్లా స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 19(వార్త వేదిక సూర్య): శంషాబాద్‌లోని రాళ్లగూడలో మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రీడా పోటీలను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయి క్రీడా పోటీలను ఇక్కడ నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.

విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా అత్యంత ముఖ్యమని తెలిపారు. క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందించడమే కాకుండా క్రమశిక్షణ, సహనం, గెలుపోటములను సమానంగా స్వీకరించే క్రీడా స్ఫూర్తిని అలవర్చుతాయని పేర్కొన్నారు. మైనారిటీ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని తెలంగాణ ప్రభుత్వం రెసిడెన్షియల్ పాఠశాలల ద్వారా నాణ్యమైన విద్యతో పాటు క్రీడల్లో ప్రోత్సాహం అందిస్తోందని తెలిపారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో ప్రతిభ చూపాలని విద్యార్థులకు సూచించారు.

ప్రియమైన విద్యార్థులారా, ఈ పోటీల్లో గెలుపుకే కాకుండా మీ ప్రతిభను చాటుకోవడమే ముఖ్యమని అన్నారు. క్రీడల్లో పాల్గొనడమే సగం విజయమని పేర్కొంటూ, ఈ క్రీడా పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# శంషాబాద్‌ను ప్రత్యేక జోన్‌గా ప్రకటించాలి

### - అఖిలపక్ష నేతల సంతకాల సేకరణ

మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 19(వార్త వేదిక సూర్య): శంషాబాద్‌ను ప్రత్యేక జోన్‌గా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ అఖిల పక్ష నాయకులు శంషాబాద్‌లో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యాపారులు, విద్యా సంస్థల ప్రతినిధులు, విద్యార్థి సంఘాలు, ప్రజాప్రతినిధులు స్వచ్ఛందంగా పాల్గొని సంతకాలు చేశారు. శంషాబాద్ మున్సిపాలిటీలో ఏడు గ్రామాలను కలుపుతూ ఒకేసారి జీహెచ్‌ఎంసీలో విలీనం చేయడం సంతోషకరమైన విషయమే అయినప్పటికీ, శంషాబాద్‌ను చార్మినార్ జోన్‌లో కలపాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్థానిక ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. గతంలో శంషాబాద్‌ను జిల్లాగా ప్రకటించాలని ఉద్యమం చేసిన సమయంలో అప్పటి ప్రభుత్వం హామీలతో మభ్యపెట్టిందని విద్యార్థి సంఘ నాయకుడు ప్రణయ్ ఆరోపించారు. శంషాబాద్‌ను ప్రత్యేక జోన్‌గా ప్రకటించాలని స్థానిక బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు కొనమొల్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శంషాబాద్‌కు నాలుగు డివిజన్లు ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం పునరాలోచన చేయాలని కోరారు. శంషాబాద్ ప్రజలంతా ఏకగ్రీవంగా చార్మినార్ జోన్‌లో విలీనాన్ని వ్యతిరేకిస్తున్నారని బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు రాచమల్ల జయసింహ తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ శంషాబాద్‌ను చార్మినార్ జోన్‌లో కలపడానికి అంగీకరించబోమని, అలా చేస్తే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. చిన్న చిన్న గ్రామాలను శంషాబాద్ మున్సిపాలిటీలో కలిపి, అనంతరం చార్మినార్ జోన్‌లో విలీనం చేయడం శంషాబాద్




ప్రజలకు అన్యాయమని విద్యాసంస్థల చైర్మన్ దేవరంపల్లి బుచ్చిరెడ్డి అన్నారు. శంషాబాద్‌కు ప్రపంచ స్థాయిలో గుర్తింపు ఉందని, అందుకే ప్రత్యేక జోన్ హోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు. విలీన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే పార్టీలకు అతీతంగా ఉద్యమం చేపడతామని విద్యార్థి నాయకుడు ఆనంద్ హెచ్చరించారు. అభివృద్ధి చెందని గ్రామాలను మున్సిపాలిటీలో కలిపి, వెంటనే జీహెచ్‌ఎంసీగా ప్రకటించి చార్మినార్ జోన్‌లో కలపడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

ఈ కార్యక్రమంలో జయసింహ, పరమేశ్వరి నరేందర్, చిన్నపందు రాజేందర్, భాస్కర్, పవిత్ర సాగర్, రాచమల్ల వర్ధన్, గుంటి చరణ్, మనీష్, మురళి, పాండు, మద్దిలేటి మాదిగ, పవన్ గౌడ్, రమేష్, నర్రగిరి, బొబ్బిలి హనుమంత్, శివ తదితరులు పాల్గొన్నారు.





# మీనా నగర్ మద్యం దుకాణాన్ని తొలగించాలి

- పాత ఇనుప సామాను స్క్రాప్ షాపును ఎత్తివేయాలి.
- మీనా నగర్ వాసుల ఆందోళన డిమాండ్.
- ఎక్సైజ్ అధికారులకు, మున్సిపల్ కమిషనర్‌కు, పట్టణ సిఐకి ఫిర్యాదులు.

**యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 19(వార్త వేదిక సూర్య):** భువనగిరి పట్టణ మీనా నగర్ ప్రధాన రహదారిపై గృహవాసాలు, ఆసుపత్రుల మధ్య నడుస్తున్న మద్యం దుకాణాన్ని, పాత ఇనుప సామాన్లను కొనుగోలు చేసే స్క్రాప్ దుకాణాన్ని తొలగించాలని డిమాండ్ చేస్తూ మీనా నగర్ కాలనీ ప్రజలు శుక్రవారం నాడు ఆ షాపుల ముందు ధర్నా నిర్వహించి ఆందోళన చేపట్టారు. తక్షణమే షాపులను తొలగించనట్లయితే కాలనీ ప్రజలే తొలగిస్తారని హెచ్చరించారు. మద్యం దుకాణాన్ని తొలగించాలని గతంలో ఎక్సైజ్ అధికారులకు వినతి పత్రాన్ని అందజేసిన పట్టించుకోక మామూళ్లకు అలవాటు పడి నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. స్క్రాప్ దుకాణం కారణంగా రోడ్డుపై ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ విషయాన్ని పట్టణ సిఐ దృష్టికి కాలనీవాసులు తీసుకుపోయారు. స్పందించిన సీఐ ప్లాట్ యజమానిని, షాప్ ఓనర్ను ఇద్దర్ని పిలిచి మాట్లాడతానని హామీ ఇచ్చారు. అదేవిధంగా మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. అధికారులు పట్టించుకోనట్లయితే తామే చర్యలకు పాల్పడతామని కాలనీవాసులు హెచ్చరించారు. పర్మిట్ దుకాణంలో మద్యం ప్రియులు చేస్తున్న గొడవలు కారణంగా మహిళలు, స్కూల్ విద్యార్థులు రోడ్డుపై నుండి వెళ్లలేక ఇబ్బందులు




గురవుతున్నారని తెలిపారు. పర్మిట్ షాపులో చేసే వెజ్, నాన్ వెజ్ మసాలాల వంటకాలతో పక్కనే ఉన్న గృహవాసాల వారు, రోడ్డు వెంట వెళ్లే వారు మసాలాల ఘాటుతో ఇబ్బందులకు గురవుతున్నారు. వివిధ చోట్ల నుండి సేకరించిన చెత్త కాగితాలు ప్లాస్టిక్ పేపర్లు కవర్లు పాత ఇనుప సామానును స్క్రాప్ దుకాణాలో అమ్ముతున్న వారు వచ్చిన డబ్బులతో పక్కనే ఉన్న మద్యం దుకాణంలో ఫుల్లుగా మద్యం సేవించి అక్కడనే రోడ్డుపై పడుకోవడం లేదా గొడవలకు దిగడం జరుగుతుంది. మందుబాబుల చర్యలతో కాలనీ ప్రజలకు రోడ్డు మీద పోయే వారికి కూడా ఇబ్బందులు ఎదురు అవుతున్నాయి అని కాలనీ ప్రజలు వాపోయారు. స్క్రాప్ దుకాణాన్ని రోడ్డుమీదికి తీసుకురావడంతో కొనుగోలు చేసిన సామానులను రోడ్డుకు అడ్డంగా వేయడంతో మెయిన్ రోడ్ నుండి భారత్ థియేటర్ రోడ్డుకు వెళ్లే మార్గం అడ్డుగా మారింది. ఎదురెదురుగా వచ్చే వాహనాలు కనపడక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని కాలనీవాసులు వాపోయారు. ఈ రెండు దుకాణాలు కాలనీకి ఇబ్బందులు గురి చేయడమే కాకుండా ఆసుపత్రుల్లో ఉన్న రోగులకు ప్రజలకు సమస్యగా మారినందున అధికారులు గుర్తించి తక్షణమే తొలగించాలని కాలనీ ప్రజలు కోరారు. ఈ ఆందోళన కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వెల్దుర్తి రఘునాథ్, శివాజీ యూత్ అసోసియేషన్ సభ్యులు పోతనక్ సన్నీ, కరిపే నరేష్, కర్పే సురేష్, కాలనీ పెద్దలు తంగేళ్లపల్లి లక్ష్మణ చారి, బండారు బాలరాజు, శివారెడ్డి లక్ష్మీనరసయ్య, పెండం వెంకటేష్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ విపత్తుపై చీఫ్ సెక్రెటరీ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

**యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 19(వార్త వేదిక సూర్య):** జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో వరదలు, పరిశ్రమల ప్రమాదాల నివారణపై ఈనెల 22న నిర్వహించు మాక్ ఎక్సర్సైజ్ గురించి శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఎన్ డిఎంఏ (నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ) డైరెక్టర్ సుధీర్ బాల్, తెలంగాణ ఫైర్ సర్వీస్ డైరెక్టర్ నారాయణరావు, సంబంధిత శాఖల అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ రామకృష్ణా రావు మాట్లాడుతూ వరదలు, పరిశ్రమల, రహదారుల ప్రమాదాలే కాక వివిధ రకాలుగా జరిగే విపత్తుల సమయంలో తీసుకోవాల్సిన చర్యలు, ముందు జాగ్రత్తలపై సంబంధిత శాఖల యంత్రాంగానికి పూర్తి అవగాహన ఉండాలన్నారు. వరదల సమయంలో ప్రజలను అప్రమత్తం చేయడం, వరద నీటిలో చిక్కుకున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించి రిలీఫ్ క్యాంపులలో అవసరమైన మౌలిక




వసతులను కల్పించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాల్సి ఉంటుందన్నారు. వివిధ ప్రమాదాల్లో గాయపడ్డ క్షతగాత్రులకు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు వైద్య బృందాలు అప్రమత్తంగా ఉండాలన్నారు. విపత్తు సమయంలో నీటిపారుదల, విద్యుత్, రహదారుల, పోలీస్, వైద్య, పౌరసరఫరాల, తదితర శాఖల అధికారులు సమన్వయంతో పని చేసేందుకు ఏటా



మాక్ ఎక్సర్సైజ్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, డిఆర్ఓ జయమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఆర్డీవో శేఖర్ రెడ్డి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

## విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించడమే లక్ష్యం

**మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 19(వార్త వేదిక సూర్య):** శంషాబాద్ మండలం పాలమాకులలోని మహాత్మ జ్యోతిరావు పూలే తెలంగాణ రాష్ట్ర బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల-కళాశాలలో తెలంగాణ బీసీ వెల్ఫేర్ రాష్ట్రస్థాయి అండర్-14, అండర్-17, అండర్-19 స్పోర్ట్స్ మీట్-2025-26 పోటీలను శుక్రవారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ గారు టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా స్థాయి క్రీడా పోటీలను ఈ ప్రాంతంలో నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా అత్యంత ముఖ్యమని, క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందించడమే కాకుండా క్రమశిక్షణ, ఓర్పు, గెలుపోటములను సమానంగా స్వీకరించే క్రీడా స్ఫూర్తిని అలవర్చుతాయని తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రెసిడెన్షియల్ పాఠశాలల ద్వారా నాణ్యమైన విద్యతో పాటు క్రీడలకు విశేష ప్రోత్సాహం అందిస్తోందని అన్నారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని రాష్ట్ర, జాతీయ స్థాయిలో





రాణించాలని విద్యార్థులకు ఆయన పిలుపునిచ్చారు.

"ప్రియమైన విద్యార్థులారా, ఈ పోటీల్లో మీరు గెలుపు మాత్రమే లక్ష్యంగా కాకుండా మీ ప్రతిభను చాటుకునేలా పోటీపడాలి. క్రీడల్లో పాల్గొనడమే సగం విజయం" అని పేర్కొంటూ, ఈ స్పోర్ట్స్ మీట్‌లో పాల్గొంటున్న క్రీడాకారులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలమాకుల సర్పంచ్ కట్కూరి కోటేశ్వర్ గౌడ్, స్థానిక ప్రజాప్రతినిధులు, రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో గెలిచిన ఓడిన ప్రజల మధ్యే ఉంటాం...

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఉద్యమాలు నిర్వహిస్తాం : సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు

**మోత్కూరు, డిసెంబర్ 19(వార్త వేదిక సూర్య):** ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన స్థానిక ఎన్నికల్లో సిపిఎం పక్షాన కొన్ని చోట్ల గెలుపు మరికొన్ని చోట్ల ఓడినా తాము నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఉద్యమాలు నిర్వహిస్తామని సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు.

శుక్రవారం నాడు మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో సిపిఎం గ్రామ ముఖ్య కార్య కర్తల సమావేశం దడిపల్లి ప్రభాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని, ఓటమి భవిష్యత్ రాజకీయాలకు అనుభవంగా మారుతాయని పేర్కొన్నారు. ఓటమి చెందినంత మాత్రాన నిరుత్సావ పడవల్సిన అవసరం లేదని, ఓటమి గెలుపుకు పునాది అవు తుందని, దైర్యంగా ప్రజా సమస్యలపై పోరాడాలని పార్టీ శ్రేణులను కోరారు. కమ్యూనిస్టులకు ఎన్నికల్లో గెలుపోటములు ముఖ్యం కాదని ,ప్రజా సమస్యలే ప్రధాన ఏజెండాగా ఎంచుకొని ప్రజా క్షేత్రంలో పని చేయాలని అన్నారు.

పీడీత, తాడిత ప్రజలకు ఎర్రజెండా ప్రతినిత్యం అండగా




ఉంటుందని, దోపిడీ అణచివేత ఎక్కడైతే ఉంటుందో అక్కడే ఎర్ర జెండా ఉంటుందన్నారు.

స్థానిక ఎన్నికల్లో రాగిబావి, పాటిమట్ల గ్రామాలలో బి.ఆర్.ఎస్ అవగాహనతో వెళ్ళామని, పాలడుగులో స్వతంత్రంగా పోటీచేయడం జరిగిందని తెలిపారు. ఆదరించిన ప్రజలకు, రాగిబావి ఉప సర్పంచ్ గా అవకాశం కల్పించిన ఆ గ్రామ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులకు పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, పార్టీ సీనియర్ నాయకులు ఎం.డీ వజీర్, వెండి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.







# యూరియా బుకింగ్ విధానంపై అవగాహన

**మోత్కూరు, డిసెంబర్ 19(వార్త వేదిక సూర్య):** యూరియా కొనుగోలుపై వ్యవసాయ రైతులు మొబైల్ నెంబర్ ద్వారా ఆన్ లైన్‌లో బుకింగ్ సులభంగా లాగిన్ కావొచ్చునని మండల వ్యవసాయ అధికారి (ఏ .ఓ ) వద్దేమాన్ కీర్తి , విస్తరణ అధికారి అశోక్ కుమార్ లు అన్నారు. శుక్రవారం నాడు మండలంలోని పాటిమట్ల రైతు వేదికలో రైతులతో సమావేశమై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూరియా బుకింగ్ పూర్తి చేయడానికి పట్టా, భూ యజమానులు, నాన్ పట్టా ఎన్ . డి ఎస్ రైతులు పౌలుదారులు మాత్రమే అర్హులని పేర్కొన్నారు. బుకింగ్ చేసిన తర్వాత ఎకరానికి మూడు బ్యాగులు ఫర్టిలైజర్స్ రిటైలర్ల నుండి మూడు బ్యాగులు కొనుగోలు చేయవచ్చని తెలిపారు.

# భక్తీ శ్రద్ధలతో అయ్యప్ప పడి పూజ

**మోత్కూరు, డిసెంబర్ 19(వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో అయ్యప్ప స్వాములు శుక్రవారం నాడు మోత్కూర్ హర్షవర్ధన్, కన్నెస్వామి, ,ప్రదీప్ శర్మ గురు స్వామిలు అత్యంత భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి పడిపూజను ఘనంగా నిర్వహించారు. గణపతి,సుబ్రహ్మణ్యం, లక్ష్మీ దేవి,అయ్యప్ప స్వామిలకు అష్టోత్తరాలతో పూజలు జరిపారు. అయ్యప్ప స్వామికి



పంచామృతాలతో,గంధం, విభూతి,పసుపు,కుంకుమ, పూలతో అభిషేకాలు నిర్వహించారు. అయ్యప్ప మాలదారులకు, భక్తులకు అన్న ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలదారులు, భక్తులు గురుస్వామి మజ్జిగ మధు సూదన్ రెడ్డి, స్వాములు సూదగాని పాండు, ఆరాని శేఖర్, బాసోజు లక్ష్మణ్, రాజేంద్ర ప్రసాద్, జిల్లా కనకరత్నం, పట్టురి శివ, బీసు రాంబాబు, ,శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**రామన్నపేట, డిసెంబర్ 19(వార్త వేదిక సూర్య):** రామన్నపేట మండల పరిధిలోని ఇంద్రపాలనగరం గ్రామంలో శుక్రవారం ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు తనిఖీ చేశారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కొనుగోలు కేంద్రంలో ఉన్న ధాన్యాన్ని పరిశీలించి కొనుగోలు ఎందుకు ఇంత ఆలస్యం అయిందని, ఇప్పటికే రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో పూర్తి చేసి ఉండాలి కదా అని,ఆలస్యం చేయకుండా



వెంటనే కాంటా వేసి కొనుగోలు పూర్తి చేయాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలన్నారు. ఇప్పటి వరకు కొనుగోలు చేసినంత వరకు టాబ్ ఎంట్రీ పూర్తి చేశారా అని అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ ఉండకుండా ఎప్పటికపుడు ట్యాబ్ ఎంట్రీలు పూర్తి చేయాలన్నారు.ట్యాబ్ ఎంట్రీలు పూర్తయిన రైతుల అకౌంట్ లలో డబ్బులు జమ అయ్యాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రూ.51,116/- విరాళం

**కోరుట్ల, డిసెంబర్ 19(వార్త వేదిక సూర్య):** రూ.3 కోట్ల వ్యయంతో అయ్యప్ప ఆలయ ఆవరణలో నిర్మించనున్న ద్వాదశ జ్యోతిర్లింగ సహిత శ్రీ శివాలయానికి కోరుట్ల వాస్తవ్యులు, బిల్డింగ్ కన్స్ట్రక్షన్ మేస్త్రి శ్రీ గుంజి శ్రీనివాస్-సుశీల దంపతులు రూ. 51,116/లు విరాళం సమర్పించారు.శివాలయ నిర్మాణంలో మీరు తమవంత సహకారం అందించి పరమేశ్వరుని కృపకు పాత్రులు కాగలరని మిమ్మల్ని ప్రత్యేకంగా కోరుతున్నాము






## బిసిలకు 57% టికెట్స్ ఇవ్వబోతున్నం

### -బిఎస్పీ జిల్లా అధ్యక్షుడు గంధమల్ల లింగస్వామి

మోటకొండూరు/వార్త వేధిక సూర్య:
బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గంధమల్ల లింగాస్వామి మీడియా సమావేశంలో మాట్లా రానున్న బీసీ లకు ఇచిన మాట ప్రకారం కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు 42% బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేయడం జరి



గింది. ఎన్నో ఏళ్లుగా రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా వెనుకకు నెట్టి వేయబడుతూనే ఉన్నారు. కావాలని రాజకీయ పార్టీలు వెనక్కి నెట్టివేస్తూనే ఉన్నారు అందుకే "బీసీ ల సమస్య దేశీయ సమస్య" అని కాన్షీరాం బహుజన సమాజ్ పార్టీ నెలకొల్పడం జరిగింది. బీసీ లకు ప్రస్తుతం 27%రిజర్వేషన్లు రావటానికి కారణం బహుజన సమాజ్ పార్టీ అని తెలియజేశారు. మరో మారు 42% రిజర్వేషన్లు సాధించడం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో కోట్లాడుతామని తెలియజేశారు. జనాభా దామాషా ప్రకారం 56.7% బీసీ జనాభా ఉంది దాని ప్రకారం టిక్కెట్లు కేటాయిస్తుంది. ఇంకా ఏ పార్టీ అయినా ఇచ్చే ప్రేమ ఉందా అని ప్రశ్నించడం జరిగింది.ఎంపీటీసీ, జెడ్పీటీసీ లుగా పోటీ చేయాలని అనుకునే వారు మీరు ఏ ఇతర పార్టీ లకు వెళ్ళాల్సిన పని లేదు మనకంటూ ఒక వేదిక ఉంది అని తెలియజేస్తూ 9948188710 ని సంప్రదించగలరు.

## నూతన సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డిని ఘనంగా సన్మానించిన మాజీ సర్పంచ్ బాషబోయిన ఉప్పలయ్య

ఆత్మకూరు (ఎం), డిసెంబర్ 19 (వార్త వేదిక సూర్య):
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం లింగరాజుపల్లి గ్రామ నూతన సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డిని ఆత్మకూరు మాజీ మండల పార్టీ అధ్యక్షులు,



కూరెళ్ళ మాజీ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎర్ర నరేందర్ రెడ్డి, ఎర్ర నవీన్ రెడ్డి, బోయిని మత్స్యగిరి, నరేందర్ రెడ్డి, మెట్టు నర్సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ఐలయ్యనీ కలిసిన మాటూరు సర్పంచ్ జన్నె సిద్దులు

మోటకొండూరు,డిసెంబర్ 19 (వార్త వేదిక సూర్య):
ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో మాటురు గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్త అని గ్రామ సర్పంచ్ జన్నే సిద్దులు అన్నారు. గ్రామంలో సర్పంచ్ గా గెలిచిన అనంతరం ఆలేరు ఎమ్మెల్యే బిర్ల ఐలయ్య నీ తమ గ్రామ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో, గ్రాస్థులతో కలిసి మర్యాదపూర్వకంగా కలసి ఆశీర్వాదం తీసుకున్నారు. బిర్ల ఐలయ్య సిద్దులుకి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల వరకే రాజకీయాలు



ఉండాలి గ్రామ ప్రజలకు అందరికీ అందుబాటులో ఉంటూ సేవలు అందివ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## బిర్ల ఫౌండేషన్ చెర్మెన్ బిర్ల అనితనీ కలిసిన ఆరెగూడెం సర్పంచ్ దివ్య మకరజ్యోతి కార్తీక్ ముదిరాజ్

మోటకొండూరు, డిసెంబర్ 19 (వార్త వేదిక సూర్య):
ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బిర్ల ఐలయ్య సతీమణి, బిర్ల ఫౌండేషన్ ఛైర్మెన్ బిర్ల అనిత నీ ఆరెగూడెం గ్రామ సర్పంచ్ పెరబోయిన దివ్య మకరజ్యోతి కార్తీక్ ముదిరాజ్ లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బిర్ల అనిత వారినీ శాలువాతో సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు.అరేగూడెం గ్రామంలో ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని సూచించారు.గెలుపు కోసం పని చేసిన ఏ



ఒక్కరినీ కూడా మరచి పోవద్దని ఎన్నికల వరకే రాజకీయాలు ఉండాలని ఎన్నికలు అయిపోయాక అభివృద్ధి పై దృష్టి సారించాలని సూచించారు.

# సర్పంచ్ ఎన్నికల్లో ఓడినా... ఇచ్చిన మాట నెరవేర్చి 'నాయకుడి'గా గెలిచాడు..

- ఓటమితో కృంగి పోకుండా ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేసిన పాటిమాట్ల బి.ఆర్.ఎస్ సర్పంచ్ అభ్యర్థి గిరగాని ఉమ శ్రీనివాస్
- సుమారు రూ.2 లక్షల విలువైన 120 గజాల ప్లాట్‌ను మజీద్ నిర్వహణ కమిటీకి అప్పగింత
- ఎన్నికల్లో గెలుపు ఓటములకు అతీతంగా సామాజిక బాధ్యత
- బి.ఆర్.ఎస్ సర్పంచ్ అభ్యర్థి గిరగాని ఉమ శ్రీనివాస్‌ని అభినంధించిన గ్రామస్థులు

మోత్కూరు, డిసెంబర్ 19(వార్త వేదిక సూర్య):
ఇటీవల స్థానిక ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా ఓడిపోయిన ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. ఆ దంపతులు. వివరాలలోకి వెళితే మండలంలోని పాటిమట్ల గ్రామ సి.పి.ఎం బల పర్చిన బిఆర్ఎస్ అభ్యర్థి గిరగాని ఉమ, శ్రీనివాస్. 41 ఓట్ల స్వల్ప తేడాతో సమీప



అభ్యర్థి బండ రమబిబివిజయ్ రెడ్డి తో ఓటమి పాలైనప్పటికీ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. పాటిమట్ల గ్రామంలోని 8వ వార్డు కాశవారిగూడెం ప్రాంత మజీద్‌కు ప్లాట్ ఇప్పిస్తామని ఎన్నికల ప్రచారంలో మాట ఇచ్చిన గిరగాని ఉమ, శ్రీనివాస్, ఓటమి తర్వాత కూడా తన మాటకు కట్టుబడి శుక్రవారం ఆ హామీని కార్యరూపంలోకి తీసుకొచ్చారు. సుమారు రూ.2 లక్షల విలువైన 120 గజాల ప్లాట్‌ను మజీద్ నిర్వహణ కమిటీకి అప్పగించారు. ఎన్నికల్లో గెలుపు ఓటములకు అతీతంగా సామాజిక



బాధ్యతతో వ్యవహరించిన గిరగాని ఉమ శ్రీనివాస్ తీరుపై గ్రామస్తుల నుంచి ప్రశంసలు అందుకుంటున్నారు. ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం నాయకత్వ లక్షణమని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ,రాజకీయ లాభనష్టాలను పక్కనపెట్టి హామీలను అమలు చేయడం అరుదైన విషయమని పేర్కొంటూ గిరగాని ఉమ, శ్రీనివాస్‌కు అభినందనలు తెలిపారు.

# మోత్కూరు మున్సిపాలిటీని అభివృద్ధిలో అగ్రభాగాన నిలబెడతా..

### - ఎమ్మెల్యే మందుల సామేల్

మోత్కూరు, డిసెంబర్ 19(వార్త వేదిక సూర్య):
మోత్కూరు మున్సిపాలిటీని సమగ్రంగా అభివృద్ధి చేసి, అభివృద్ధిలో ముందు వరుసలో నిలబెడతానని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ అన్నారు. శుక్రవారం నాడు మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం సమీపంలో ఉన్న క్రీడా ప్రాంగణానికి ప్రహరీ గోడ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సామేల్ మాట్లాడుతూ గతంలో మినీ స్టేడియం నిర్మాణం కోసం దాతలు 6 ఎకరాల భూమిని ప్రభుత్వానికి అందించారని గుర్తు చేశారు.

ఈ 6 ఎకరాలలో 2 ఎకరాలు కస్తూర్బా బాలికల విద్యాలయానికి కేటాయించగా, మిగతా భూమి ప్రభుత్వ వినియోగంలో లేకపోవడంతో ఈ నేపథ్యంలో భూముల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని తిరిగి స్వాధీనం చేసుకునే ప్రయత్నం దాతలు చేశారని తెలిపారు. ఈ వ్యవహారంపై హైకోర్టు స్పష్టంగా నాలుగు ఎకరాల భూమి ప్రభుత్వానిదేనని తీర్పు ఇచ్చిందని, కోర్టు తీర్పును అందరూ గౌరవించాల్సిన బాధ్యత ఉందన్నారు. క్రీడాకారుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని క్రీడా ప్రాంగణానికి ప్రహరీ గోడ నిర్మాణం కోసం కలెక్టర్ ఎం.డీ.ఎఫ్ నిధుల నుంచి రూ.15 కోట్లను కేటాయించారని తెలిపారు. ఈ నిధులతో వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించి, త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులను ఆయన ఆదేశించారు. భవిష్యత్‌లో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి సుమారు రూ.15 కోట్ల నిధులు అవసరమవుతాయని ఆ నిధులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయి తాను ప్రత్యేకంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మండలంలో ప్రభుత్వ భూములు ఎక్కడ గుంట భూమి ఉన్న ఆ భూములను కాపాడాలని తహాశీల్దార్ కు సూచించారు. ఈ క్రీడా ప్రాంగణంలో తక్షణమే బోర్ వేయాలని. మున్సిపల్ కమీషనర్ ను ఎమ్మెల్యే ఆదేశించారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ భూములను ప్రజల అవసరాల కోసం సమర్థవంతంగా వినియోగించుకోవాలని, వాటిని కాపాడుకోవడం అధికారుల బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూముల రక్షణకు చర్యలు తీసుకోవాలని తహాశీల్దార్ ను



ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ పి.జ్యోతి, ఎంఈఓ తీపిరెడ్డి గోపాల్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ కే సతీష్ కుమార్, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ గుర్రం లక్ష్మీ నర్సింహ్మారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, కస్తూర్బా బాలికల విద్యాలయం ఎస్. ఓ. యాదమ్మ, డిసిసి ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పోచం జగన్, పన్నాల శ్రీనివాస్ రెడ్డి యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీకార్యదర్శి మందుల సురేష్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్, ఉపాధ్యక్షులు పురుగుల నర్సింహ్మా , స్థానిక కాంగ్రెస్ నాయకులు పోలినేని స్వామి రాయుడు, బయ్యని రాజు, పల్లపు సమ్మయ్య, సోషల్ మీడియా మండల, పట్టణ కన్వీనర్లు పాలోజు శేఖరా చారి, బందెల రవి తదితరులు పాల్గొన్నారు.

## సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో అన్నపూర్ణ అమావాస్య అన్నప్రసాద వితరణ సేవ విజయవంతం

కోరుట్ల, డిసెంబర్ 19(వార్త వేదిక సూర్య):
సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో అన్నపూర్ణ అమావాస్య అన్న ప్రసాద సేవ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలోని కల్లూరు రోడ్ సబ్ స్టేషన్ వద్ద గల హనుమాన్ దేవాలయం ముందర నిర్వహించిన అన్నప్రసాద వితరణ సేవ కార్యక్రమం ఈ రోజు భక్తుల ఆశీస్సులతో, దాతల సహకారంతో అత్యంత విజయ వంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో సుమారు 1200 మందికి పైగా భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు.అన్నదానం యొక్క మహత్తును చాటేలా ఈ కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమానికి ముందు స్థానిక శ్రీ హనుమాన్ దేవాలయంలో దేవాలయ అర్చకులు శ్రీ కృష్ణ పంతులు వైదిక నిర్వహణలోరుద్రాభిషేకం, అన్నపూజ, గోపూజ అన్నపూర్ణ మాత పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం అన్నపూర్ణ మాత ఆశీస్సులతో అన్నప్రసాద వితరణ జరిగింది. "ఎవరూ ఆకలితో ఉండకూడదు" అనే సేవా సంకల్పంతో అమావాస్య రోజున పితృ దేవతల తృప్తి కోసం చేపట్టిన ఈ కార్యక్రమం, సమాజంలో సేవాభావాన్ని మరింత బలపరిచిందని నిర్వాహకులు తెలిపారు. అన్నప్రసాదం స్వీకరించిన భక్తుల ముఖాల్లో కనిపించిన సంతృప్తి ఈ కార్యక్రమం యొక్క నిజమైన విజయంగా నిలిచిందన్నారు.ఈ సందర్భంగా సనాతన ధర్మ ప్రచార సమితి ప్రతినిధులు మాట్లాడుతూ ౹అన్నదానం అన్నింటిలోకెల్లా ఉత్తమ దానమని, ఈ





సేవా కార్యక్రమాన్ని భవిష్యత్తులో కూడా నిరంతరంగా ప్రతీ అమావాస్య రోజున పట్టణంలోని ఏదో ఒక ప్రదేశంలో కొనసాగిస్తామని వెల్లడించారు.

ఈ పవిత్ర సేవా కార్యక్రమానికి సహకరించిన దాతలు, స్వచ్ఛంద సేవకులు, ఆలయ అర్చకులు నిర్వాహకులకు సమితి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది.ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్షులు మంచాల జగన్, అన్నపూర్ణ అమావాస్య అన్న ప్రసాద సేవ కమిటీ చైర్మన్ వనపర్తి చంద్రమోహన్, కన్వీనర్ గంప శివకుమార్, కోశాధికారి మంచాల రమేష్, కమిటీ సభ్యులు కంఠం సదాశివ, పల్లెర్ల మహేందర్, కట్కం రంజిత్, సాడిగె మహేష్, కేజీ కృష్ణ, శ్రీపతి రమేష్, మంచాల రాజలింగం స్వామి,స్వచ్ఛంద సేవకులు ఆడెపు నరేష్, అల్లాడి ప్రవీణ్, చౌదరి పూర్ణిమ, పద్మ, అడ్డాల ప్రభాకర్, సమ్మెట మల్లయ్య, వనపర్తి లింగయ్య, కొత్త గణేష్, పిడుగు గుణకర్ రెడ్డి, వనపర్తి ఆంజనేయులు, అల్లాడి మహేష్, నార్ల ప్రకాష్, తాటికొండ కృష్ణ ప్రహ్లాద్ , ఎలిమి బుచ్చన్నా, చెన్న నరహరి, తడక రాజు, వేముల సుజీత్, మిట్టపల్లి బుచ్చి రెడ్డి, చాడ శ్రీనివాస్, కూర గాయాల శేఖర్, పిన్నం శెట్టి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నుండి పలువురు సస్పెండ్

### మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథ రాజు

### గ్రామ పంచాయితీ ఎన్నికల్లో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై క్రమశిక్షణ చర్యలు

### మండల కేంద్రంలో కాంగ్రెస్ నేతలతో కలిసి మీడియా సమావేశం

### ఆదేశాలు జారీ చేసిన డిసిసి అధ్యక్షుడు ,ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బిర్ల ఐలయ్య

మోటకొండూరు, డిసెంబర్ 19(వార్త వేదిక సూర్య):
మూటకొండూరు మండలంలోని గ్రామపంచాయతీ ఎన్నికల్లో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన పలువురుని కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు డిసిసి జిల్లా అధ్యక్షులు , ప్రభుత్వ ఆలేరు ఎమ్మెల్యే ఐలయ్య ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరునీ రఘునాథరాజు మోటకొండూరు మండల కేంద్రంలో మీడియా సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయితీ ఎన్నికల్లో



కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు వ్యతిరేకంగా పనిచేసినందుకు మండలంలోని పలు గ్రామాల నుండి పలువునీ కాంగ్రెస్ పార్టీ సస్పెండ్ చేసినట్లు వారు తెలిపారు. ఈ సస్పెన్షన్ రెండు సంవత్సరాల వరకు ఉంటుందని వారు అన్నారు .సస్పెండ్ అయిన వారిలో నాంచారి పేట గ్రామానికి చెందిన పైల్ల విట్టల్ రెడ్డి, తేర్యాల గ్రామానికి చెందిన పంజాల రాజు గౌడ్, ఇరుకుల్లా సునీత, వాకిటి విమల, భూ రెడ్డి సుధాకర్ రెడ్డి,చందేపల్లి గ్రామానికి చెందిన బోట్ల నర్సింగరావు, కందడి రవీందర్ రెడ్డి, ఎన్నె నర్సిరెడ్డి లు ఉన్నారు.పార్టీ వ్యతిరేఖ కార్యకలాపాలకు పాల్పడితే క్రమ శిక్షణ చర్యలు తప్పవని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సత్యనారాయణ శర్మ, సత్యనారాయణ గౌడ్, సుధాకర్ రెడ్డి, శివ, అంజయ్య గౌడ్ ,ఎండి మదర్,పి అమరేందర్ ,పి వెంకటేష్, ఎం అశోక్, జి మల్లయ్య,ఏనుగు అంజిరెడ్డి ,బోట్ల సంజీవ, కాంగ్రెస్ పార్టీ మండల, పలు గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# గుండ్రాంపల్లి గ్రామపంచాయతీ ఉపసర్పంచిగా ఆకుల కృష్ణ ఎన్నిక

**చిట్యాల, డిసెంబర్ 19 (వార్త వేదిక సూర్య):** శుక్రవారం నాడు జరిగిన గుండ్రాంపల్లి గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆకుల కృష్ణ గెలుపొందడం జరిగింది. ఈ ఎన్నికను మండల ఎంఈఓ సైదా నాయక్ ఎన్నికల అధికారిగా నిర్వహించడం జరిగింది. అనంతరం నూతన ఉప సర్పంచ్‌గా ఎన్నికైన ఆకుల కృష్ణ మాట్లాడుతూ తనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామ ప్రజల అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తానని అన్నారు తన ఎన్నికకు సహకరించిన గ్రామ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు నకిరేకల్ ఎమ్మెల్యే వీరేశంగారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# మణికొండ మున్సిపాలిటీలో డివిజన్ల విభజన అన్యాయం

### - నాలుగు డివిజన్లు ఏర్పాటు చేయాలి

**మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 19(వార్త వేదిక సూర్య):** పేరు ప్రఖ్యాతలు గాంచిన మణికొండ మున్సిపాలిటీలో దాదాపు 90 వేల మంది ఓటర్లు, రెండు లక్షలకుపైగా జనాభా ఉన్నప్పటికీ కేవలం మణికొండ, నెక్నంపూర్ అనే రెండు డివిజన్లకే పరిమితం చేయడం తీవ్ర అన్యాయమని నెక్నంపూర్ స్థానిక నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. కనీసం పుప్పాలగూడ, చిత్రపురిల పేర్లతో కలిపి మొత్తం నాలుగు డివిజన్లుగా విభజించటం సమంజసమని వారు అభిప్రాయపడ్డారు. ఒకవేళ అది సాధ్యం కాకపోతే, కనీసం పుప్పాలగూడ పేరుతో



ఒక అదనపు డివిజన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు కుంభగళ్ల ధనరాజ్ మాట్లాడుతూ, ప్రస్తుతం మణికొండ పరిసర ప్రాంతాల్లో పేరు గాంచిన అలకాపూర్ టౌన్‌షిప్‌తో పాటు వెంకటేశ్వర కాలనీ, ఈ.వీ.వీ కాలనీ, పోయినార్ కాలనీ, వైఎస్సార్ కాలనీ, గోల్కొండ హిల్స్, బ్లూ ల్యాగూన్, కోహినూర్ విలాస్, ఫ్లోటిలా, వుడ్‌ల్యాండ్స్ విల్లాలు వంటి అనేక కాలనీలు నెక్నంపూర్ డివిజన్ పరిధిలో విస్తరించి ఉన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో నెక్నంపూర్ పేరును మార్చవద్దని కూడా తమ వినతి పత్రంలో స్పష్టంగా పేర్కొన్నట్లు వారు వెల్లడించారు.

# ఈనెల 22 నుండి యధావిధిగా ప్రజావాణి కార్యక్రమం...

**యాదాద్రి భువనగిరి బ్యూరో, డిసెంబర్ 19(వార్త వేదిక సూర్య):** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ నెల 22వ తేదీ (సోమవారం) నుండి యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ హనుమంతరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉండడం వల్ల ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ముగిసినందున ప్రజావాణి కార్యక్రమం తిరిగి యధావిధిగా కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు.



# ప్రకృతి



నిర్మలమైన మనసుతో చూడు
ప్రకృతి మాట్లాడుతుంది
గాలితో కలసి నాట్యం చేస్తు
పాటలే పాడుతుంది

కాలాన్నే మైమరిపిస్తుతోంది
మన తీపి జ్ఞాపకాలను తట్టిలేపుతుంది

కాని మన స్వార్ధ కార్యకలాపాల వల్ల
ప్రకృతి వైపరీత్యాలకు కారణమవుతున్నాం

తరుముకొస్తున్న ప్రళయాన్ని
ముంచుకొస్తున్న విలయాన్ని
కనిపెట్ట లేక పోతున్నాం

ప్రకృతి ఆరాధనే మన బ్రతుకుబాటకు పూలబాట
కాబట్టి మొక్కలు నాటుతు పకృతిని కాపాడుకుంటూ
సంతోష సిరుల ప్రకృతితో కలసి సాగుదాం

- మంజుల పత్తిపాటి
మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డ్కెరెక్టర్
యాదాద్రి భువనగిరి జిల్లా
తెలంగాణ రాష్ట్రం
చరవాణి 9347042218



# శ్రీ చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

### డిఫెన్స్ వినియోగదారుల హక్కుల సంఘం డిమాండ్

**మోత్కూరు, డిసెంబర్ 19(వార్త వేదిక సూర్య):** మోత్కూరు పట్టణంలో నిర్వహిస్తున్న శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం విద్యార్థులను తీవ్ర ఇబ్బందులను గురి చేస్తున్నారని , ఆ పాఠశాల యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిఫెన్స్ వినియోదారుల హక్కుల సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. శుక్రవారం నాడు ఈ మేరకు మోత్కూరుకు వచ్చిన జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డికి డిఫెన్స్ వినియోగదారుల హక్కుల సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గుమిడెల్లి పరశురాములు మాట్లాడుతూ శ్రీ చైతన్య పాఠశాలలో గత కొంతకాలంగా ప్రిన్సి పాల్, ఇద్దరూ ఏజీఎం కోఆర్డినేటర్ మధ్య



గొడవలు జరుగు తున్నాయని... ఈ క్రమంలో గొడవల కారణమైన వారిలో ఇద్దరూ ఉపాధ్యాయులైన (ఇంగ్లిష్, కంప్యూటర్), ఆ పాఠశాల నుంచి తొలగించడంతో విద్యార్థుల భవిష్యత్ అంధకారమైందని ఆరోపించారు. పాఠశాల బోధన విషయంపై విద్యార్థులు, వారి తల్లిదండ్రులు దృష్టికి తీసుకపోవడంతో ఇటీవల (ఇంగ్లిష్, కంప్యూటర్) అవగాహన లేని ఉపాధ్యాయుల నియమించారని పేర్కొన్నారు.

ఈ పాఠశాలలో విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విజయనంది స్తామని చెప్పి విద్యార్థుల నుండి అధిక ఫీజు వసూలు చేస్తున్నారని, తక్షణమే ఈ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి దృష్టికి తీసుకపోగా ఆయన వెంటనే డిఇఓ తన చరవాణి ద్వారా శ్రీ చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు పరశురాములు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వినియోగదారుల ముఖ్య సలహాదారులు అన్నం దాసు మత్స్యగిరి అన్నపురెడ్డి క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలి

### రాచకొండ ఏహెచ్ టియు ఎస్ఐ రాములునాయక్

**ఎల్ బి నగర్, డిసెంబర్19(వార్త వేదిక సూర్య):** సమాజం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని రాచకొండ ఏహెచ్ టియు ఎస్సై కె. రాములు నాయక్ అన్నారు. రాచకొండ పోలీస్ కమీషనర్ ఆదేశానుసారం యస్ఓటి ఎల్బినగర్ ఇంచార్జ్ అడిషనల్ డిసిపి యండి షాకీర్ హుసేన్ సూచనల మేరకు శుక్రవారం సరూర్ నగర్ పోలీసు స్టేషన్ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో విద్యార్థులకు అవగాహనా సదస్సు ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలకార్మికులు, నిర్బంధ కార్మికులుగా పనిచేయించే యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

బాలబాలికలపై లైంగిక వేధింపులు, బాల్యవివాహాలు, బాలికలను, మహిళలను మోసపూరితంగా బలవంతంగా అపహరించి బలవంతపు వ్యభిచారం చేయించినా చట్టరీత్యా నేరమన్నారు. బాలలను అమ్మి వారితో బిక్షాటన చేయించడం బాలికలను వేధించడం, సైబర్ క్రైమ్స్ చేయించడం, అవయవాల మార్పిడికి వీళ్ళను ఉపయోగించడం మహిళలకు ప్రయాణంలో టిసేఫ్ అప్లికేషన్ ఉపయోగించడం, రోడ్డు భద్రత, మత్తు పదార్థాల వాడకం, కొత్త




చట్టాలపైన అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఏహెచ్ టియు ఎస్సైలు జి. వెంకటశ్రీను, ఎండి ఖలీల్ అహ్మద్, ఏఎస్సై ఎన్. అనురాధ సిబ్బంది కె. లలిత, కె. అరుణ కాలేజీ ప్రిన్సిపల్ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# న్యూ రాంనగర్‌లో మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం...

### దశాబ్దాల సమస్యకు పరిష్కారం చూపిన మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్

**భువనగిరి,డిసెంబర్ 19(వార్త వేదిక సూర్య):** యాదాద్రి - భువనగిరి జిల్లా కేంద్రంలోని భువనగిరి పట్టణంలోని 8వ వార్డు న్యూ రాంనగర్ కాలనీలో ఎన్నో యేండ్లుగా ఉన్న మంచినీటి సమస్యకి శాశ్వత పరి ష్కారం చేసి ఇంటింటికి నల్ల అందించి మంచినీటి సౌకర్యం కల్పించడం జరిగిందని బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ అన్నారు. పట్టణ సమీపంలోని 8వ వార్డు రాంనగర్ కాలనీలోని అమృత్ పథకం 2 కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా పురపాలక సంఘాలను అభివృద్ధి చేయడం కోసం భువనగిరి పట్టణానికి ఏడు కోట్ల పైగా నిధులు మంజూరు చేయగా అందులో భాగంగా నూతన పైప్ లైన్ ద్వారా



ప్రతి ఇంటికి మంచి నీటి సరఫరా కోసం ఏర్పాటు చేస్తున్న పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని 8వ వార్డు న్యూ రాంనగర్ కాలనీ ఏర్పడి పది సంవత్సరాలకు పైగా కావస్తున్న భువనగిరి పురపాలక సంఘం మంచినీటి కుళాయిల ద్వారా ఇంటింటికి నీళ్లు రాక పట్టిపీడిస్తున్న మంచినీటి సమస్యను శాశ్వతంగా నిర్మూలించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మరియు చామల కిరణ్ కుమార్ రెడ్డి పార్లమెంట్ సభ్యుల సహకారంతో పట్టణాన్ని మరియు వార్డులోని న్యూరాంనగర్ కాలనీలో ఉన్న ప్రతి ఇంటికి మంచినీటి పథకం ద్వారా ఈ కాలనీలో మూడు ఇంటర్నల్ లింకుల ద్వారా గేటు వాళ్లను ఏర్పాటు చేసి ప్రతి ఇంటికి మంచి నీటిని అందించే విధంగా కాలనీలో ఉన్న ఇతర అభివృద్ధి పనులను సైతం త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో కాలనీ వాసులు బెల్లం కొండ ఉపేందర్,కంఠం నరేష్,బెల్లం కొండ సురేష్, సుబ్బారావు, పబ్లిక్ హెల్త్ ఏఈ లోకేష్ మరియు వాటర్ సప్లై సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల మనసు గెలుచుకున్న వారే నాయకులు..

### సుద్దాల నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన ఉప్పల్ బిఆర్‌యెస్ డివిజన్ ప్రెసిడెంట్ గణగాని అంజయ్య.



**గుండాల, డిసెంబర్ 19(వార్త వేదిక సూర్య):** సుద్దాల గ్రామానికి నూతనంగా సర్పంచ్‌గా గడ్డమీది మహోదయ్ గౌడ్ ఉప సర్పంచ్‌గా కాసం నాగేష్ మరియు వార్డు సభ్యులు మరియు సుద్దాల గ్రామానికి నూతనంగా మరియు వార్డు సభ్యులు నియమితులైన సందర్భంగా ఉప్పల్ బి ఆర్ యెస్ డివిజన్ ప్రెసిడెంట్ గణగాని అంజయ్య శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా గణగాని అంజయ్య మాట్లాడుతూ ప్రజల మనసు గెలుచుకున్న వారే నిజమైన నాయకులని ఉప్పల్ బి ఆర్ యెస్ డివిజన్ ప్రెసిడెంట్ గణగాని అంజయ్య పేర్కొన్నారు. ఈనెల 17న జరిగిన మూడోదశ సుద్దాల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గడ్డమీది మహోదయ్ గౌడ్ సర్పంచ్‌గా గెలుపొందిన విషయం విధితమే.ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగిన సుద్దాల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌గా గెలవడం అభినందనీయమన్నారు. గ్రామ అభివృద్ధికి కట్టుబడి పని చేయాలని తెలియజేశారు.



# ఆర్థిక సహాయం అందజేసిన డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి

**వలిగొండ, డిసెంబర్ 19(వార్త వేదిక సూర్య):** వలిగొండ మండల పరిధిలోని ఆరూరు గ్రామంలో అనారోగ్యంతో పటం వెంకటయ్య మృతి చెందారు. పటం వెంకటయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ, యాదాద్రి భువనగిరి జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమం లో అరూర్ గ్రామ సర్పంచ్ సుక్క ముత్యాలు, గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ,వార్డ్ మెంబెర్స్ రేఖ మచ్చగిరి, వేముల అనిల్ కుమార్, గుట్ట డైరెక్టర్ కోడితల కరుణాకర్, కాంగ్రెస్ నాయకులు కొప్పుల బాలరాజు, బండారు నరసింహ రెడ్డి, దామెర అంజయ్య, పోలేపక నరసింహ, కసారబోయిన నరసింహ, రెబ్బాస్ నరేష్, పులగల్ల వెంకటయ్య, చిలకమర్రి శ్రీను,పిట్టల సుధాకర్, పందిరి సంపత్, కొప్పుల మధు, షరీఫ్, బోలుగుల రాజు, గ్రామస్థులు పాల్గొన్నారు.




# పెన్షనర్ల మహాసభలను జయప్రదం చేయండి

**నల్లగొండ,డిసెంబర్ 19 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నల్లగొండ తృతీయ జిల్లా మహాసభలు డిసెంబర్ 21న మిర్యాలగూడలోని వై జంక్షన్ దగ్గర ఎస్.ఎస్.ఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించబడుతున్నాయని, జిల్లాలోని పెన్షనర్లందరూ హాజరై మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి పందిరి శ్యాంసుందర్ కోరారు. శుక్రవారం జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో పందిరి శ్యాంసుందర్ మాట్లాడుతూ.. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు పోతుల నారాయణరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలకుర్తి కృష్ణమూర్తి, ప్రభుత్వ రంగ సంస్థల కార్మిక సంఘం నాయకులు ఎం. జనార్దన్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ లింగా అరుణ హాజరవుతున్నారని, ఈ మహాసభలలో పెన్షనర్ల సమస్యలపై పలు తీర్మానాలను ప్రవేశపెట్టడం జరుగుతుందని పెన్షనర్ల అపరిష్కృత సమస్యలపై తదుపరి పోరాట కార్యక్రమాన్ని రూపొందిస్తామని పెండింగ్ లో ఉన్న 5 డిఏల సాధనకు, పిఆర్సి కోసం తమకార్యాచరణను రూపొందిస్తామని అన్నారు. ఈ జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షులు కుకుడాల గోవర్ధన్ ,జిల్లా కోశాధికారి యం.డి.అబ్దుల్ ఖాదర్, రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీమతి వనం వాణిశ్రీ, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు గుండాల బిక్షమయ్య ,చేపూరి పరశురాములు, జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి కాంపల్లి రాఫెల్, సీనియర్ నాయకులు చొల్లేటి యోగేంద్రనాథ్, జయలక్ష్మి, యం.డి. అస్కర్, మదనాచారి, సూర్యనారాయణ, దేవచిత్తం ,రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చైతన్యపురిలో బిఆర్ఎస్‌లో చేరికలు

**ఎల్ బి నగర్, డిసెంబర్ 19(వార్త వేదిక సూర్య):** చైతన్యపురి డివిజన్ కు చెందిన కాంగ్రెస్ నాయకులు శుక్రవారం బిఆర్ఎస్ డివిజన్ మాజీ కార్పొరేటర్ విట్టల్ రెడ్డి ఆధ్వర్యంలో చైతన్యపురి డివిజన్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్



రెడ్డి, ప్రభాకర్, తిరుమల్ రెడ్డిలు ఎల్బినగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు తోట మహేష్ యాదవ్, నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, త్రివేది, పవన్, గట్టు శ్రీను, రమణ రెడ్డి, వీరన్నయాదవ్, ప్రవీణ్ చారీ తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# సైబర్ నేరగాళ్ళ పట్ల జాగ్రత్తగా ఉండాలి

**సైబర్ క్రైమ్ డిఎస్పి లక్ష్మీనారాయణ**

**డిజిటల్ అరెస్ట్ పేరుతో బారి మోసానికి పన్నాగం వేసిన సైబర్ నేరగాళ్లు**

**వెంటనే స్పందించి బాధితుడి నుండి 18 లక్షల రూపాయలు బదిలీ కాకుండా కాపాడిన నల్లగొండ జిల్లా సైబర్ క్రైమ్ పోలీస్..**

నల్లగొండ,డిసెంబర్ 19 (వార్త వేదిక సూర్య): డిజిటల్ అరెస్ట్ అంటూ బెదిరింపులకు గురి చేస్తూ 18 లక్షల రూపాయలు తమ అకౌంట్ కి ట్రాన్స్ఫర్ చేయాలి లేదంటే మీమ్మల్ని అరెస్ట్ చేస్తామని భయభ్రాంతులకు గురిచేసిన కేసును నలగొండ జిల్లా సైబర్ క్రైమ్ పోలీసులు వెంటనే స్పందించి బాధితుని వద్ద నుండి 18 లక్షల రూపాయలు బదిలీ కాకుండా కాపాడారు. వివరాల్లోకి వెళ్తే..నల్లగొండ పట్టణానికి చెందిన రిటైర్ టీచర్ పుచ్చకాయల దేవేందర్ రెడ్డి పేరుతో సైబర్ నేరగాళ్లు కొత్త సిమ్ తీసుకుని, అతనికి ఫోన్ కాల్ చేసి బెంగళూరులో అసాంఘిక



కార్యకలాపాలు చేస్తున్నట్లు తప్పుడు ఆరోపణలు చేస్తూ, మిమ్మలిని అరెస్ట్ చేస్తున్నట్లు బెదిరించారు. మీరు అరెస్ట్ కాకుండా ఉండాలంటే మేమిచ్చిన అకౌంట్ నెంబర్‌కు వెంటనే రూ.18 లక్షలు డిపాజిట్ చేయాలి అంటూ డిమాండ్ చేసారు.వీరి బెదిరింపులకు భయపడి బాధితుడు ప్రకాశం బజార్‌లోని ఎస్‌బీఐ బ్యాంకుకి వెళ్లి రూ.18 లక్షలు డిపాజిట్ చేయాలని మేనేజర్ ను కోరడంతో అనుమానం వచ్చిన మేనేజర్ వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులకు సమాచారం ఇచ్చింది. తక్షణమే సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీనారాయణ, ఎస్ఐ విష్ణుకుమార్, సిబ్బంది అక్కడికి చేరుకొని దేవేందర్ రెడ్డిని విచారించగ జరిగిన సంఘటన తెలపగా అతనికి వచ్చిన ఫోన్ కాల్ లిస్ట్‌ను పరిశీలించి సైబర్ నేరగాళ్లకు తిరిగి కాల్ చేసి ప్రశ్నించగా తడపడుతూ వెంటనే ఫోన్ స్విచ్ ఆఫ్ చేసారు.ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ డీఎస్పీ మాట్లాడుతూ.. డిజిటల్ అరెస్ట్ పేరుతో ప్రభుత్వ సంస్థలు లేదా అధికారులు గాని బెదిరించటం, భయపెట్టడం చేయరు. వీడియో కాల్స్ ద్వారా అరెస్టులు చేయరు. ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. అటువంటి కాల్స్ వస్తే నమ్మకుండా వెంటనే www.cybercrime.gov.in నందు లేదా 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేసి రిపోర్ట్ చేయాలని సూచించారు.
సకాలంలో స్పందించి సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా కాపాడిన నల్లగొండ సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీనారాయణ, ఎస్సై విష్ణు, హెడ్ కానిస్టేబుల్ రియాజ్, కానిస్టేబుల్ మోక్షిద్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

# అర్హులైన ప్రతి విద్యార్థికి ప్రభుత్వ విద్య, సంక్షేమ పథకాలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలి

నల్లగొండ,డిసెంబర్ 19 (వార్త వేదిక సూర్య): ప్రభుత్వ విద్య, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి విద్యార్థికి పూర్తిస్థాయిలో అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. ఫ్రీ మెట్రిక్ స్కాలర్షిప్ ల పై శనివారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో విద్య, సంక్షేమ శాఖలు, లీడ్ బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు. స్కాలర్షిప్ దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, అర్హత, నిర్ధారణ, బ్యాంకు ఖాతాల ధ్రువీకరణ వంటి అన్ని దశలను సమయపాలనతో పూర్తి చేయాలని సూచించారు. ప్రత్యేకంగా బ్యాంకు ఖాతాల అనుసంధానంలో లోపాలు, ఆధార్ సీడింగ్ సమస్యల వల్ల విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా లీడ్ బ్యాంక్ అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. 50 శాతం దరఖాస్తులు పూర్తిచేసిన మండలాలు 100% పూర్తి చేసే విధంగా ప్రయత్నం చేయాలని ఎం ఈ ఓ లకు ఇచ్చిన టార్గెట్ ను పూర్తి చేయాలని కోరారు . జిల్లాలో 6 శాతం ఉన్న స్కాలర్షిప్ దరఖాస్తులను 60% పూర్తి చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జిల్లా కు అభినందనలు తెలియజేశారని, ఇది అందరి సమిష్టి కృషి అని





తెలిపారు. 100% దరఖాస్తులు పూర్తిచేసిన తిరుమలగిరి సాగర్ ఎం ఈ ఓ ను కలెక్టర్ అభినందించారు. విద్యాశాఖ, సంక్షేమ శాఖ అధికారులు విద్యాసంస్థల స్థాయిలో అవగాహన కల్పిస్తూ విద్యార్థులు స్కాలర్షిప్లకు దూరం కాకుండా పర్యవేక్షణ చేసి స్కాలర్షిప్ అందే విధంగా చూడాలని అన్నారు.
రెవిన్యూ అదనపు కలెక్టర్ జే .శ్రీనివాస్,జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి ,జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శశికళ లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ శ్రామిక్,తదితరులు ఉన్నారు.

# ముందస్తు అప్రమత్తతతో విపత్తుల సమయంలో ప్రాణ నష్టాన్ని నివారించవచ్చు

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు**

నల్లగొండ,డిసెంబర్ 19 (వార్త వేదిక సూర్య): ముందస్తు అప్రమత్తత తో విపత్తుల సమయంలో ప్రాణ నష్టాన్ని నివారించవచ్చునని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు.శుక్రవారం, ప్రకృతి విపత్తుల నిర్వహణకు సంబంధించి మాక్ ఎక్సర్సైజ్ కార్యక్రమ నిర్వహణ, వైపరీత్యాల నివారణ నిర్వహణ చర్యలపై సిఎస్ రామకృష్ణ రావు, జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ (నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటి) అధికారులతో కలిసి, రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో హైద్రాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ నెల 22న విపత్తుల నిర్వహణ మాక్ ఎక్సర్సైజ్ ను విజయ వంతంగా నిర్వహించాలని కలెక్టర్‌లను ఆయన ఆదేశించారు.

ముందస్తు అప్రమత్తత ద్వారా విపత్కర సమయాల్లో ప్రాణ నష్టాన్ని నివారించడంతోపాటు, ఆస్తి నష్టాలు తగ్గించగలుతామని చెప్పారు. పరిస్థితులను అంచనా వేయగలిగితే నష్టాలను తగ్గించగలుగుతామని వివరించారు. వైపరీత్యాల సమయంలో సమాచార మార్పిడి అత్యంత కీలకమని అన్నారు. ఇందుకోసం అవసరమైన అన్ని సాధనాలు వినియోగించుకోవాలని స్పష్టం చేశారు.వైపరీత్యాల సమయంలో ప్రాణాలు కాపాడటమే లక్ష్యంగా పని చేయాలని తెలిపారు. విపత్తుల సమయంలో సుమారు 35






శాఖలు సమన్వయంతో మెలగాలని తెలిపారు. వర్షపాతం, ప్రాజెక్టుల నీటిమట్టం, నీటి విడుదల, వంతెనలు, రోడ్ల స్థితి వంటి అంశాల రియల్ టైమ్ సమాచారం ప్రజలకు చేరవేయాలని చెప్పారు. అత్యవసర సమయాల్లో ప్రజలకు అవసరమయ్యే అన్ని సేవల టోల్ ఫ్రీ నంబర్ల సమాచారం ప్రజలందరికీ తెలిసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణ, వైద్య సేవలు అనేవి వైపరీత్యాల సమయంలో అత్యంత కీలకమని అన్నారు. రాష్ట్రంలోని ఎస్డిఆర్ఎఫ్ బృందాలకు ఎన్డిఆర్ఎఫ్ బృందాలు సహకారం అందిస్తాయని తెలిపారు. అవసరమైతే అత్యవసర సమయాల్లో హెలికాప్టర్ సేవలు వినియోగించుకోవచ్చని అన్నారు. పరిశ్రమల్లో ప్రమాదాలు సంభవించకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ అధికారులు విపత్తు నివారణ చర్యలపై పలు అంశాలను కూలంకషంగా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ , ఏఎస్పి రమేష్ ,జడ్పీ సీఈవో శ్రీనివాసరావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి అగ్నిమాపక శాఖ అధికారి సందీప్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్‌లను రద్దుచేయాలి

**లేబర్ ఆఫీస్ ముందు ధర్నాలో తుమ్మల వీరారెడ్డి**

నల్లగొండ,డిసెంబర్ 19 (వార్త వేదిక సూర్య): తెలంగాణ మెడికల్ మరియు సేల్స్ రిప్రజెంటేటివ్ యూనియన్ (సీఐటీయూ )రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు డిసెంబర్ 19 న డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ ఆఫీస్ నల్గొండ వద్ద మెడికల్ రిప్రజెంటేటివ్స్ పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు.నల్గొండ జిల్లా అధ్యక్షులు పాల్వయ్ హరిప్రసాద్ ఆధ్వర్యంలో కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని ,సేల్స్ ప్రమోషన్




ఎంప్లాయిస్ యాక్ట్ ను పరిరక్షించాలని, ప్రజలకు సరసమైన ధరలకు ప్రాణాంతక తదితర మందులను సరసమైన ధరలకు సరఫరా చేయాలని, అలాగే మెడికల్ రిప్స్ కు న్యాయమైన వేతనాలు ఇవ్వాలని, 8 పనిగంటలు అమలుపరచాలని, మేనేజ్మెంట్ల వేధింపులు ఆపాలని, మెడికల్ రంగంలో కార్పొరేట్ల ఆధిపత్యాన్ని తగ్గించాలని తదితర డిమాండ్లతో డిప్యూటీ లేబర్ కమిషనర్ కి మెమరండం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కామ్రేడ్ వీరారెడ్డి, సిఐటియు పట్టణ కన్వీనర్ అవుట రవీందర్ మరియు జిల్లా మెడికల్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఉప కార్యదర్శి పవన్ నల్గొండ టౌన్ మెడికల్ మరియు కెమిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.రఘుపతి కార్యదర్శి వి.శ్రీనివాసులు, కోశాధికారి జి వెంకటేశ్వర్లు మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నిరంజన్, నల్గొండ జిల్లా కార్యదర్శి సోమా స్వామి ఉప కార్యదర్శులు జీవన్, తాజుద్దీన్, ఉపాధ్యక్షుడు చందు గౌడ్, కోశాధికారి అనుదీప్, కౌన్సిల్ జాయింట్ కన్వీనర్స్ పోలా రమేష్,, ముకేష్, మరియు కార్యార్గ సభ్యులు అనిల్, శ్రీనివాస్, నరేశ్, ఉమశంకర్, తదితరులు పాల్గొన్నారు.

# గెలుపొందిన సిపిఎం పార్టీ వార్డ్ సభ్యులకు సన్మానం

గట్టుప్పల, డిసెంబర్ 19 (వార్త వేదిక సూర్య): గ్రామపంచాయతీ ఎన్నికల్లో తెరటుపల్లి, వెల్మకన్నే గ్రామాలలో నూతనంగా ఎన్నికైన సిపిఎం వార్డ్ మెంబర్లను సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం



గట్టుప్పల మండల కేంద్రంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెరటు పల్లి, వెల్మకన్నే గ్రామాలను ఆదర్శవంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దాలని స్ఫూర్తిదాయకమైన పాలన అందించాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. ప్రజల పక్షాన ఉంటూ ప్రజల కోసం ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని నూతనంగా ఎన్నికైన వార్డు మెంబర్లకు ఆయన సూచించారు.తేరటుపల్లి గ్రామంలో సర్పంచ్ ను, తెరటుపల్లి, వెల్మకన్నే గ్రామాలలోవార్డ్ మెంబర్లను గెలిపించినందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.
రాబోయే ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలలో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న నాయకులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గట్టుప్పల మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం, మండల కమిటీ సభ్యులు చాపల మారయ్య, కర్నాటి సుధాకర్, పగిళ్ల శ్రీనివాస్అచ్చిన శ్రీనివాస్, వల్లూరి శ్రీశైలం, టేకుమట్ల కృష్ణ, కర్నాటి వెంకటేశం, ఖమ్మం రాములు పెదగాని నరసింహ, నూతన వార్డు మెంబర్లు బండ నరేందర్ నాగమణి, టేకుమెట్ల కృష్ణ, వల్లూరి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర విస్తృత సమావేశాలను విజయవంతం చేద్దాం

**- ఎం. రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి**

నల్లగొండ,డిసెంబర్ 19 (వార్త వేదిక సూర్య): ఈనెల డిసెంబర్ 28, 29 తేదీలలో జనగామ జిల్లా కేంద్రంలో జరగనున్న టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ విస్తృత సమావేశాల పోస్టర్ ను నల్లగొండ జిల్లా కార్యాలయంలో ఆ సంఘ రాష్ట్ర కార్యదర్శి ఎం రాజశేఖర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రెండు రోజులపాటు జరిగే ఈ సమావేశాలలో విద్యా సదస్సు జరుగుతుందని, విద్యావేత్తలు ప్రముఖులు ఈ సమావేశాల్లో పాల్గొని ప్రభుత్వ విద్యారంగా బలోపేతం కోసం కార్యచరణ చర్చించడం జరుగుతుందని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న టీఎస్ యుటిఎఫ్ జిల్లాల నాయకత్వం పాల్గొంటారని తెలిపారు. ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధి కోసం ఉపాధ్యాయులు, విద్యారంగ అభిమానులు ఎక్కువ సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, ఉపాధ్యక్షులు నర్రా శేఖర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎడ్ల సైదులు జిల్లా కార్యదర్శులు గేర నరసింహ




నలపరాజు వెంకన్న, పగిళ్ళ సైదులు, కొమ్మరాజు సైదులు, ఆడిట్ కమిటీ కన్వీనర్ మిట్టపల్లి మురళయ్య, సభ్యులు మధు సూధన్, వివిధ మండలాల బాధ్యులు పాల్గొన్నారు.




# గట్టుప్పల గ్రామ ఉప సర్పంచ్‌గా కమ్మం లక్ష్మయ్య ఎన్నిక

**ఏడూ గ్రామా పంచాయతీలో ఉప సర్పంచ్‌ల ఎన్నిక పూర్తి**

గట్టుప్పల,డిసెంబర్ 19 (వార్త వేదిక సూర్య): గట్టుప్పల మండలం లోని ఏడూ గ్రామ పంచాయతీల్లో ఉప సర్పంచ్‌లు ఖరారు. గట్టుప్పల ఖమ్మం లక్ష్మయ్య, తెరటపల్లి బొట్టు శివకుమార్, కమ్మగూడెం గోలి ప్రసాద్, శేరిగూడెం ముడిగా అరుణ, వెల్మకన్నె గంగనబోయిన మహేష్, అంతంపెట ఆంబోతు శారద, నమాపురం కంచుకట్ల సుదర్శన్, ఎన్నికైనట్లు ఎంపిడిఓ వసంత లక్ష్మి తెలిపారు.



# సర్పంచ్ ఉప సర్పంచ్‌లను సన్మానించిన సింగిల్ విండో డైరెక్టర్ చేరుపల్లి ఆంజనేయులు

గట్టుప్పల,డిసెంబర్ 19 (వార్త వేదిక సూర్య): గట్టుప్పల గ్రామ సర్పంచ్ నామని జగన్నాథం ఏకగ్రీవంగా ఎన్నికైన ఉప సర్పంచ్ కమ్మం లక్ష్మయ్య ను కలిసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన సింగిల్ విండో డైరెక్టర్ చేరుపల్లి ఆంజనేయులు.ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి




సహకారం తోనే గ్రామ అభివృద్ధి సాధ్యమని తెలిపారు ఈ కార్యక్రమంలో ధనలక్ష్మి సిల్క్ చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షులు నామని శివరాములు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నామని బుచ్చయ్య సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచమంతా ఐక్యమత్యంగా జరుపుకునే గొప్ప పండుగ క్రిస్మస్

నల్లగొండ,డిసెంబర్ 19 (వార్త వేదిక సూర్య): ప్రపంచమంతా ఐక్యమత్యంగా జరుపుకునే గొప్ప పండుగ క్రిస్మస్ అని యూనివర్సల్ చర్చి వ్యవస్థాపకుడు రెవరెండ్ ఎం రవి కుమార్, మచిలీపట్నం కు



చెందిన షారాజ్యోతి గ్రేస్ పార్ల అన్నారు. గ్రాండ్ క్రిస్మస్ సెలబ్రేషన్స్ సందర్భంగా పట్టణంలోని శాంతినగర్ సువార్త నిలయంలో జరిగిన గ్రాండ్ క్రిస్మస్ సెలబ్రేషన్ లో పాల్గొని కేక్ కట్ చేసి వాక్య సందేశాన్ని అందించారు. అనంతరం నల్లగొండ నియోజకవర్గంలోని వందమంది వితంతువుల కు క్రిస్మస్ కానుకగా చీరలు అందించారు. అనంతరం క్రిస్మస్ గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో యూనివర్సల్ చర్చి సంఘ పెద్దలు సిహెచ్ ప్రభాకర్,ఎం రాములు, దుబ్బా అనిల్,,నరేష్,జీవన్, విజయ్ కుమార్, సండే స్కూల్ విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నిక కాబడిన గ్రామ సర్పంచులకు సన్మానం

నల్లగొండ, డిసెంబర్ 19 (వార్త వేదిక సూర్య): టీఎన్జీవోస్ జిల్లా నాయకులు ఎన్డీసీఎంఎస్ మాజీ అధ్యక్షులైన బోళ్ళ జ్ఞానలత వెంకట్ రెడ్డి, కొపోల్లు సర్పంచ్‌గా గెలిచిన సందర్భముగా, కంకణాల పెళ్లి పాశం సునంద సంపత్రెడ్డి,



సందీప్ రెడ్డి , ఆరెగూడెం సర్పంచిగా గెలిచిన సిద్ధి వెంకన్నని, గోదోరి గూడెం సర్పంచ్ గా గెలిచిన నామా చక్రవర్తి లను ఎన్డీసీఎంఎస్ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసి నూతనంగా ఎన్నిక కాబడిన గ్రామ సర్పంచులను సన్మానించారు. ఎండి సి ఎం ఎస్ మాజీ అధ్యక్షులైన బోళ్ళ వెంకట్ రెడ్డి ప్రజా సమస్యలపై అహర్నిశలు పోరాడుతూ ప్రజలకు సేవ చేస్తూ తన రాజకీయ లక్ష్యాన్ని ఛేదించుకుంటూ ముందుకు సాగుతున్న యువ నాయకుడు అని అన్నారు.బోళ్ళ వెంకట్ రెడ్డి కి టీఎన్జీవోస్ పక్షాన శుభాకాంక్షలు తెలియజేసారు. ముందు ముందు పెద్ద పెద్ద పదవులను పొందాలని భగవంతుని కోరారు,ఈ కార్యక్రమం లో టీఎన్జీవోస్ కార్యవర్గ సభ్యులు జిల్లా అధ్యక్షుడు నాగిళ్ళ మురళి, కార్యదర్శి శేఖర్ రెడ్డి, నల్గొండ మార్కెట్ కమిటీ ఛైర్మన్ జూకూరి రమేష్, ఆంజనేయులు, మనోజ్, ప్రదీప్, భాస్కర్, శ్రీను, ఆకునూరు లక్ష్మయ్య, రణధీర్, సత్యనారాయణ, రవినాయక్, సైదులు నాయక్,సునీత, రెబెకా, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# మెగా ఫ్యాన్స్‌తో అనిల్ రావిపూడి మీట్ అండ్ గ్రీట్

అనిల్ రావిపూడి డైరెక్షన్‌లో మెగాస్టార్ చిరంజీవి హీరోగా తెరకెక్కుతున్న సినిమా మన శంకర వరప్రసాద్ గారు. నయనతార హీరోయిన్ గా నటిస్తోంది. సంక్రాంతికి వస్తున్నాం తర్వాత అనిల్ రావిపూడి నుండి వస్తున్నా ఈ సినిమాపై ఇప్పటి నుండే భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాను భారీ చిత్రాల నిర్మాణ సంస్థ ÷న్ స్క్రీన్స్ బ్యానర్ పై సాహు గారపాటి మరియు గోల్డ్ బాక్స్ ఎంట్టంల్గ÷న్మెంట్స్ పై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతి కనుకాగా జనవరి 12న వరల్డ్ వైడ్ గా రిలీజ్ కాబోతుంది మన శంకర వరప్రసాద్ గారు. ఈ నేపథ్యంలో మెగాస్టార్ అభిమానులతో మీట్ అండ్ గ్రీట్ నిర్వహించారు దర్శకుడు అనిల్ రావిపూడి, నిర్మాత సాహు గారపాటి. ఫ్యాన్స్ కి గిఫ్ట్ హ్యాంపర్లు తో పాటు నూతన సంవత్సర క్యాలండర్స్, మనశంకర వరప్రసాద్ టీ షర్ట్స్.. పెన్‌తో పాటు స్వీట్స్ మరికొన్ని మరికొన్ని బహుమతులు అందజేశారు. సినిమాకు సంబందించిన ముచ్చట్లతో పాటు ఇతర విశేషాలను కూడా ఫ్యాన్స్‌తో పంచుకున్నారు మేకర్స్. అలాగే మెగాస్టార్ చిరు నుండి వింటేజ్ కామెడీ సినిమా వచ్చి చాలా కాలం అయింది ఇప్పుడు అలంటి సినిమాను ఇస్తున్నందుకు దర్శకుడు అనిల్ రావిపూడికి అభినందనలు తెలిపారు. వింటేజ్ స్టైల్ చిరు కామెడీ టైమింగ్ కు అనిల్ రావిపూడి మేకింగ్ కలగలిపి మన శంకర వరప్రసాద్ గారు సూపర్ హిట్ అవుతుందని ఫ్యాన్స్ ఈ సినిమా కోసం ఈగర్ గా వెయిట్ చేస్తున్నారు.



# ఓ మంచి సినిమా ప్రయత్నంలో ఉన్నాం..

## డెకాయిట్‌పై అడవి వేష్ కామెంట్

ఆలస్యమైనా ప్రేక్షకులకు మంచి సినిమా అందించాలన్నదే నా తపన. అంతర్జాతీయ ప్రమాణాలతో రూపొందుతున్న 'డెకాయిట్' విషయంలో మేమంతా గర్వపడుతున్నాం అని అడివి శేష్ అన్నారు. ఆయన కథానాయకుడిగా... షానియల్ డియో దర్శకత్వంలో రూపొందుతున్న సినిమానే 'డెకాయిట్'. మృణాల్ ఠాకూర్ కథానాయిక. అనురాగ్ కశ్యప్ కీలక పాత్ర పోషించారు. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తున్నారు. సునీల్ నారంగ్ సహ నిర్మాత. ఈ చిత్రం వచ్చే ఏడాది మార్చి 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. గురువారం హైదరాబాద్‌లో టీజర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కథానాయకుడు అడివి శేష్ మాట్లాడుతూ ఎక్కడికి పోయాడు? ఏం చేస్తున్నాడు? అంటూ నా గురించి ఎక్స్‌లో చర్చ జరుగుతోంది. నేను ఎక్కడికీ పోలేదు. ఈ సినిమానే చేస్తున్నా. ఇలా చాలా పెద్ద సినిమా. తెలుగు, హిందీ భాషల్లో చేశాం. నేను, షానియల్ కలిసి రాశాం. అనురాగ్ కశ్యప్ మాకు మార్గనిర్దేశనర చేశారు. మృణాల్ అద్భుతమైన నటనని ఇందులో చూస్తారు. ఈ సినిమా అంతర్జాతీయ ప్రమాణాలతో రూపొందడానికి కారణం నిర్మాత సుప్రియ. సునీల్, జాన్వి ఈ సినిమాని మరింత ముందుకు తీసుకెళు తున్నారు. ప్రేక్షకుల మనసుల్లో ఎప్పటికీ గుర్తుండిపోయే పాత్రల్లో నటించడమే నా లక్ష్యం అని అన్నారు. మృణాల్ ఠాకూర్ మాట్లాడుతూ నా మనసుకు దగ్గరైన సినిమా ఇది. హృదయం పెట్టి పనిచేశా. 'సీతారామం' సినిమాని స్వప్నతో, ఇప్పుడు సుప్రియ... మహిళా నిర్మాతలతో కలిసి సినిమా చేయడం చాలా బాగుంది. శేష్ పాత్ర చాలా బాగుంటుంది. ఈ సినిమాకోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నా' అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ 14ఏళ్ల కిందట కాలిఫోర్నియాలో శేష్ అన్నను కలిసినప్పుడు ఒక కథ గురించి మాట్లాడుకున్నాం. అక్కడ మొదలైన ప్రయాణం ఈ సినిమా వరకూ చేరింది. నేను ఈ దేశంలో ఉండటానికి కారణం ఆయనే. ఆయన మార్గనిర్దేశకత్వరలోనే ఈ సినిమా చేశానని అన్నారు.

# నిధి అగర్వాల్ పట్ల అనుచిత ప్రవర్తన

## దర్యాప్తు చేపట్టిన పోలీసులు

నిధి అగర్వాల్ గత కొన్ని రోజులుగా టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారిన పేరు. ఇటీవల హైదరాబాద్‌లోని లూలు మాల్‌లో 'రాజాసాబ్' సినిమా సాంగ్ ప్రమోషన్ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆమెకు ఎదురైన



చేదు అనుభవం ఇప్పుడు పెద్ద చర్చకు దారి తీసింది. ప్రమోషన్ ఈవెంట్‌కు భారీగా తరలివచ్చిన అభిమానులు నిధి దగ్గరకు చేరుకునేందుకు ప్రయత్నించడంతో పరిస్థితి అదుపు తప్పింది. కొందరు హద్దులు దాటి ప్రవర్తించడంతో నిధి తీవ్ర అసౌకర్యానికి గురైనట్లు సమాచారం. ఈ ఘటన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో మహిళల భద్రతపై మరోసారి ప్రశ్నలు తెరపైకి వచ్చాయి. పరిస్థితి తీవ్రతను గమనించిన బాడీగార్డులు వెంటనే రంగంలోకి దిగడంతో నిధిని అక్కడి నుంచి సురక్షితంగా బయటకు తీసుకెళ్లారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. ఈ నేపథ్యంలో నిధి అగర్వాల్‌కు సంబంధించిన పాత వీడియోలు, ఇంటర్వ్యూల్లో చేసిన వ్యాఖ్యలు నెట్టింట మళ్లీ వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా ఆమె గతంలో కాస్టింగ్ కౌచ్ అంశంపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. ఓ ఇంటర్వ్యూలో నిధి మాట్లాడుతూ, సినిమా పరిశ్రమలో కాస్టింగ్ కౌచ్ అనేది 'రాక్షసి లాంటిదని' పేర్కొన్నప్పటికీ, అది తనకు వ్యక్తిగతంగా ఎదురుకాలేదని చెప్పింది. అలాంటి పరిస్థితి వస్తే చాలా బాధగా అనిపిస్తుందని ఆమె స్పష్టం చేసింది. ఇప్పుడు లూలు మాల్ ఘటన తర్వాత ఆమె అప్పటి వ్యాఖ్యలు మరోసారి వెలుగులోకి రావడంతో, అభిమానులు మరియు నెటిజన్లు నిధికి మద్దతుగా నిలుస్తున్నారు. ప్రస్తుతం నిధి అగర్వాల్ డైరెక్టర్ మారుతి దర్శకత్వంలో ప్రభాస్ నటిస్తున్న భారీ చిత్రం 'రాజాసాబ్'లో కథానాయికగా నటిస్తోంది.

# సనాతన ధర్మం కాపాడుకోవడం అందరి బాధ్యత

## కాశీ విశ్వేరుడిని దర్శించుకున్న బాలయ్య, బోయపాటి

వారణాసిలోని కాశీ విశ్వనాథ స్వామిని అఖండ-2 బృందం దర్శించుకుంది. నటుడు నందమూరి బాలకృష్ణ దర్శకుడు బోయపాటి కలసి కాశీని సందర్శించారు. అఖండ 2' చిత్రానికి వస్తున్న అపూర్వ స్పందన నేపథ్యంలో చిత్రయూనిట్‌తో కలిసి బాలయ్య ఆధ్యాత్మిక నగరమైన కాశీకి వెళ్లి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ



సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ.. నేటి తరం సనాతన ధర్మం గొప్పతనాన్ని తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సనాతన ధర్మాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.



'అఖండ 2' సినిమాలో తాను సనాతన సైనికుడిగా నటించానని, ఆ పాత్ర తనకు ఎంతో ఆత్మసంతృప్తిని ఇచ్చిందని బాలకృష్ణ వెల్లడించారు. ఈ సినిమాకు అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి అనూహ్యమైన స్పందన వస్తోందని తెలిపారు. ముఖ్యంగా ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను నిర్మాతలు, దర్శకుడు కలిసి కలసి సినిమా గురించి వివరించారని బాలయ్య పేర్కొన్నారు. సినిమా సందేశం, సనాతన ధర్మంపై ఉన్న అంశాలు ఆయనను ఆకట్టుకున్నాయని చెప్పారు. బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కిన 'అఖండ 2' భారీ అంచనాల మధ్య డిసెంబర్ 12న థియేటర్లలోకి వచ్చింది. విడుదలైన తొలి రోజునుంచే ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. బాలకృష్ణ అఘోరగా కనిపించిన లుక్, పవర్‌ఫుల్ డైలాగ్స్, మాస్ ఎలివేషన్లు అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఫస్ట్ వీక్‌లోనే గట్టి వసూళ్లు సాధించిన ఈ చిత్రం, ఇప్పుడు కలెక్షన్ల సునామీ సృష్టిస్తూ విజయవంతంగా రన్ అవుతోంది. ఈ సినిమాను 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపి ఆచంట కలిసి నిర్మించారు. ఎస్.ఎస్. థమన్ అందించిన సంగీతం సినిమాకు ప్రధాన బలంగా నిలిచింది. సంయుక్త మీనన్, హర్షాలీ మల్హోత్ర కీలక పాత్రల్లో నటించి కథకు మరింత బలం చేకూర్చారు. 'అఖండ 2' విజయం నేపథ్యంలో కాశీలో స్వామివారి దర్శనం చేసుకోవడం ఆనందంగా ఉందని, ఈ సినిమా తన కెరీర్‌లో మరో మైలురాయిగా నిలుస్తుందని బాలకృష్ణ తెలిపారు. ఇది కేవలం తెలుగు సినిమా కాదని, భారతీయులందరి చిత్రమని పేర్కొన్నారు. మంచి సినిమా కోసం చేసిన ప్రయత్నం ఫలించిందన్నారు. చిత్రాన్ని ఆదరించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఇప్పటికే హైదరాబాద్‌లో సక్సెస్ ఈవెంట్ నిర్వహించిన టీమ్ ఇప్పుడు ఉత్తరాదిలో సినిమాని ప్రమోట్ చేస్తోంది.




# దురుంధర్ కలెక్షన్ల వర్షం

## నెట్‌ఫ్లిక్స్‌లో భారీ ఆఫర్

బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో, 'ఉరి' ఫేమ్ ఆదిత్య ధార్ దర్శకత్వంలో రూపొందిన స్పై యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్' ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద ప్రకంపనలు సృష్టిస్తున్న విషయం తెలిసిందే. ఒకవైపు థియేటర్లలో ఈ చిత్రం దూసుకుపోతుండగా.. ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులకు సంబంధించి ఒక భారీ డీల్ కుదిరినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ సినిమా డిజిటల్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ భారీ ధరకు సొంతం చేసుకున్నట్లు సమాచారం. తాజా నివేదికల ప్రకారం నెట్‌ఫ్లిక్స్ ఈ 2సినిమా కోసం ఏకంగా రూ. 285 కోట్లు చెల్లించినట్లు టాక్ నడుస్తోంది. ఇది 'పుష్ప 2' ఓటీటీ డీల్ కంటే ఎక్కువ అని ఇండస్ట్రీ వర్గాల సమాచారం. థియేటర్లలో విడుదలైన 8 వారాల తర్వాత, అంటే 2026 జనవరి 30న లేదా ఫిబ్రవరి మొదటి వారంలో ఈ సినిమా నెట్‌ఫ్లిక్స్‌లో విడుదల అయ్యే అవకాశం ఉంది. ఈ సినిమాకు సీక్వెల్ కూడా ఉండటంతో, ఈ డీల్ రెండు భాగాలకు కలిపి జరిగిందా లేక మొదటి భాగానికే ఇంత భారీ మొత్తం ఇచ్చారా అనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది. డిసెంబర్ 5న విడుదలైన ఈ చిత్రం ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా రూ. 700 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లను సాధించింది. ఫుల్ రన్ ముగిసే సమయానికి రూ. 1000 కోట్ల క్లబ్‌లో చేరుతుందని ట్రేడ్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. రణవీర్ సింగ్, ఆర్. మాధవన్, సంజయ్ దత్, అక్షయ్ ఖన్నా, అర్జున్ రాంపాల్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటించారు. 'ధురంధర్: రివెంజ్' పేరుతో పార్ట్ 2 వచ్చే ఏడాది మార్చి 19, 2026న విడుదల కానుంది.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**